Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక : 182 | మంగళవారం, మార్చి 12 2024 | పేజీలు - 8 | వెల : 3 రూ/..

## ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం




- ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు
- తెలంగాణవ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం
- పేదల ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్లు
- డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఉన్న ఊళ్లో కేసీఆర్, పీఎం ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న ఊళ్లో బీజేపీ ఓట్లు అడగాలి
- ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పూజలు అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్‌లో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.

మిగతా 3లో...





## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

- పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్ దంపతులు
- తీర్థప్రసాదాలు ఇచ్చి, ఆశీర్వాదం చేసిన పండితులు

**యాదగిరిగుట్ట,తెలంగాణ వీణ:** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు వేడుకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఆయనతోపాటు మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు పూజల్లో పాల్గొన్నారు. తొలిసారిగా సీఎం హోదాలో యాదగిరిగుట్టకు వచ్చిన రేవంత్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు పూజలో పాల్గొన్న రేవంత్ రెడ్డి సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల వేదాశీర్వచాలు తీసుకున్నారు. వారికి వేద పండితులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన తొలి రోజు వేడుకలో సీఎం రేవత్‌తోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ పూజల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి 11 రోజులపాటు జరుగనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి యాదగిరి గుట్టకు వస్తున్న వేళ భారీగా కాంగ్రెస్ శ్రేణులు అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాసేపు తోపులాట జరిగింది. కొందరు కాంగ్రెస్ నేతలను గుడి వద్దకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకోవడం చర్చనీయాంశమైంది. పోలీసుల తీరుకు నిరసనగా వారంతా ధర్నా చేపట్టారు.

## అన్ని రాష్ట్రాల అధికారులతో సీ-ఈసీ భేటీ

**న్యూఢిల్లీ,తెలంగాణ వీణ:** సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలుస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం బృందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటించి




పరిస్థితులను అంచనా వేశారు. ఇక ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ రావొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన ఎన్నికల పరిశీలకులతో కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం అయింది. సీఈసీ రాజీవ్‌కమార్, సీనియర్ ఎన్నికల అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానంపై ఎన్నికల సంఘం పలు సూచనలు చేసింది. ఈ సమావేశంలో మొత్తం 2150 ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు

**హైదరాబాద్,తెలంగాణ వీణ:** ఈసారి సౌదీ అరేబియాలో మార్చి 10వ తేదీన ఆదివారం సాయంత్రం నెలవంక దర్శనం ఇచ్చింది. దీంతో 11వ తేదీ సోమవారం నుంచి అక్కడ చంద్రుడు దర్శనమివ్వనున్నాడు. భారతదేశం, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాల్లో మరుసటిరోజున చంద్రుడు దర్శనమిస్తాడు. అందుకే సౌదీ తర్వాతి రోజు నుంచి మన దేశంలో ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మన దేశంలో 12వ తేదీ నుంచి మంగళవారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మాసంలో ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాసాన్ని విరమించడానికి, ఉపవాసం ప్రారంభించే ముందు సెహ్రీ, ఇఫ్తార్ నిర్వహిస్తారు. ముస్లింలు ఈ నెల అంతా ఉపవాసం ఉంటారు. ఇందులో సూర్యోదయానికి ముందు సెహ్రీని, సాయంత్రం ఇఫ్తార్ తింటారు. సెహ్రీ సమయంలో పొరపాటున కూడా ఈ పదార్థాలు తినవద్దని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం. సెహ్రీ సమయంలో మీరు తృణధాన్యాల



అల్పాహారం తినకుండా ఉండాలి. శరీరానికి కావాల్సిన దానికంటే చాలా ఎక్కువ షుగర్ ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తంలో చక్కెర వేగంగా పెరుగుతుంది. ఇది మంచిది కాదు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చికెన్ ఫ్రై, సమోసా, పకోడాలు లేదా చిప్స్ మీకు రుచికరంగా అనిపించవచ్చు, కానీ అవి ఉపవాస సమయంలో మీకు సమస్యగా మారవచ్చు. దీని వల్ల కడుపు ఉబ్బరం, అజీర్తి, ఎసిడిటీ వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.



## మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,తెలంగాణ వీణ:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించనున్న రాష్ట్ర మహిళా సదస్సు ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత ఉన్నతాధికారులతో సోమవారం సమీక్షించారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ ఈ మహిళా సదస్సుకు దాదాపు ఒక లక్ష మంది స్వయం సహాయక మహిళా సభ్యులు పాల్గొంటున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సదస్సు ప్రాం గణంలో సరిపడ సీట్లు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ప్రాంగణ సమీపంలో ఆయా జిల్లాల నుండి వచ్చే బస్సులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, గేట్ ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రాంగణంలో వారికి సిద్ధంగా ఉంచిన సీట్ల వద్దకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

## సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య మరో వందేభారత్

- నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,తెలంగాణ వీణ:** దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే 12న మంగళవారం దేశవ్యాప్తంగా రూ.85,000 కోట్ల విలువైన 6 వేల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు దేశంలోని వివిధ స్టేషన్ల మధ్య 10 కొత్త వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. అయితే వీటిలో మన తెలుగు రాష్ట్రాల్లోని సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య నడవనున్న రెండో వందే భారత్ రైలును కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ఇది రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రారంభం కానున్న మూడో వందే భారత్ రైలు కావడం విశేషం.



## దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం

### సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోడీ

**న్యూఢిల్లీ,తెలంగాణ వీణ:** భారత్‌లో సాంకేతిక విప్లవాన్ని మహిళలే ముందుండి నడిపిస్తారని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన దిల్లీలో జరిగిన సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 21వ శతాబ్దంలో మహిళలు ఐటీ, స్పేస్, సైన్స్ రంగాల్లో ఎలా పేరు తెచ్చుకొంటున్నారో చూస్తున్నాం. ప్రపంచంలోనే కమర్షియల్ విమానాలను నడిపే మహిళా పైలట్ల సంఖ్య భారత్‌లోనే అత్యధికం. రానున్న రోజుల్లో దేశంలో డ్రోన్ సాంకేతికత మరింత విస్తరించనుంది. అసంఖ్యాక అవకాశాలు 'నమో డ్రోన్ దీదీ'లకు లభించనున్నాయి. గత పదేళ్లలో దేశంలోని స్వయం సహాయక బృందాల విస్తరణ అనేది ఓ పరిశోధించదగిన అంశం. అవి మహిళా సాధికారతలో చరిత్ర సృష్టించాయని ప్రధాని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరును మోదీ తప్పుపట్టారు. నేను మహిళల సాధికారతపై మాట్లాడిన ప్రతిసారీ కాంగ్రెస్ వంటి పార్టీలు అవహేళన చేస్తుంటాయి. మోదీ పథకాలు క్షేత్రస్థాయి అనుభవాలకు లభించిన ఫలితాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్‌పతి దీదీల విజయగాథలను వెల్లడించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలకు రూ.2,000 కోట్లు మూలధన సహాయ నిధిని అందించారు. దీంతోపాటు ఈ బృందాలకు రూ.8,000 కోట్లు విలువైన బ్యాంక్ రుణాలను అందించారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా 1,000 మంది మహిళలకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఇప్పటికే వీటి వినియోగంపై వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ పథకం కింద దాదాపు 15,000 స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వ్యవసాయంలో వీటి వాడకంపై శిక్షణ ఇవ్వాలన్నది దీని లక్ష్యం. పంట పర్యవేక్షణ, ఎరువుల పిచికారీ, విత్తనాలు వేయటం వంటివి నేర్పిస్తారు. ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి తానే ప్రధానిగా బాధ్యతలు చేపడతానని.. మహిళలే ప్రాధాన్యతగా పథకాలు తీసుకొస్తామని స్పష్టం చేశారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
జనరల్
NEWS
2

# కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**తెలంగాణ వీణ/బాచుపల్లి** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి మండలము రాజీవ్ గాంధీనగర్ వాసులు ఎర్రోల్ల విష్ణు వారి మిత్ర బృందం 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో దరఖాస్తుల స్వీకరణ




**తెలంగాణ వీణ / కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ సర్కిల్లోని ఈరోజు జరిగిన ప్రజావాణి డిప్యూటీ కమిషనర్ సాయిబాబా మల్లారెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తులు ప్రజలచే దరఖాస్తుల స్వీకరించారు ఈ కార్యక్రమంలో, ఇంజనీరింగ్ సెక్షన్,టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు ఇందులో భాగంగా మొత్తం నాలుగు దరఖాస్తుల స్వీకరించబడింది సర్కిల్ 25 లో, ట్యాక్స్ సెక్షన్ ఒకటి, ఇండియన్ సెక్షన్ 1, టౌన్ ప్లానింగ్ సెక్షన్ రెండు దరఖాస్తుల స్వీకరించబడునవి

# సంక్షేమ ఫలాలను లబ్ధిదారులందరికీ అందించాల్సిన బాధ్యత పాలకులదే



**తెలంగాణ వీణ, కాప్రా:** మత విద్వేష రాజకీయాలను పెంచి పోషిస్తున్న మోడీ ని గద్దె దింపాలని,సంక్షేమ ఫలాలను లబ్ధిదారులందరికీ అందించాల్సిన బాధ్యత పాలకులదేనని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. ధర్మేంద్ర, సీపీఐ నాచారం డివిజన్ కార్యదర్శి కృపాకర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాచారం శాఖ ఆధ్వర్యంలో సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. ధర్మేంద్ర, సీపీఐ నాచారం డివిజన్ కార్యదర్శి కృపాకర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ మోడీ మత రాజకీయాలను ప్రజలు గమనించాలని, మతం పేరిట ప్రజల మధ్య చీలికలు తెచ్చే నీచపు పోకడలను పౌరులంతా తిప్పికొట్టాలని వారు అన్నారు.మోడీ అన్ని మతాలను, కులాలను సమానత్వం గా గౌరవించాలే తప్ప ఒకే మతానికి వత్తాసు పలకడం దుర్మార్గమన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ను మరింతగా బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు. దీనిలో ప్రధానంగా రేషన్ కార్డులను అర్హులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సీపీఐ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తామని వారు ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ సభ్యులు సాయిలు, శోభ,రజిని, యాకయ్య, విజయలక్ష్మి, రమాదేవి, యాదమ్మ,ఉప్పలమ్మ, మౌనిక, రేణుక, విజయ, కిష్టమ్మ, యాకమ్మ, మమత,యాకలక్ష్మి,సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్** ఉప్పల్ తహసీల్దార్ కార్యాలయం లో కల్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమం లో ఎమ్మెల్యే కార్పొరేటర్లతో కలిసి చెక్కుల పంపిణి చెసారు,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లడుతూ ఉప్పల్ సర్కిల్ పరిధి లోని 134 మందికి కళ్యాణా లక్ష్మి/షాదిముబారక్ పథకం కింద మొత్తం 1కోటి34లక్షల15,544 రూపాయలను ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి లబ్ధిదారులకు ఆ మొత్తం చెక్కులను అందజేసారు. పేదల ఇండ్లలో జరుగుతున్న పెళ్లిళ్లకు ఆడపడుచు కట్నంగా కల్యాణ లక్ష్మి షాదిముబారక్ చెక్ లు నేరుగా తమ చెంతకే చేరుతుండడంతో నారి లోకం హర్షం వ్యక్తం చేస్తోంది.పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ వాణి రెడ్డి హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి , నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జేన్ శేఖర్,చిల్కనగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ,హబ్సిగుడా కార్పొరేటర్ చేతనా హరీష్ ,రామాంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణీ వెంకట్రావు బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమం లొ పాల్గోన్నారు,

# కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**తెలంగాణ వీణ కుత్బుల్లాపూర్ : సూరారం**
130 డివిజన్ సూరారం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.దీనికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మహిళా దినోత్సవం మరియు మహాశివరాత్రి ఒకే రోజు కావడం చాలా అదృష్టమని కానీ మహాశివరాత్రి వల్ల అట్టి మహిళా దినోత్సవ వేడుకలు ఈరోజు 130 డివిజన్ సూరారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రపంచంలో నారీ శక్తి ముందు ఏ శక్తి అయినా దిగదుడుపే.కొలన్ హనుమంత్ రెడ్డి కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు,అనంతరం మహిళలకు వారి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు.కొలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే అనుకున్న విధంగా అన్ని గ్యారెంటీలను అమలు చేస్తున్నామని మరియు పేద ప్రజలకు అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేస్తామని తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని మరియు వారి ప్రభుత్వం కేవలం వారి వారి ఆస్తులను పెంచుకోవడానికి మరియు కుటుంబ పరిపాలన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్** ఉప్పల్ డివిజన్ లోని పలు కాలనీల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సాయిరామ్ కాలనీ రెడ్డి మహిళా సమైక్య అద్వర్యం లో లక్ష్మీనారాయణ కాలనీ తదితర ప్రాంతాలలో జరిగిన వేడుకలలో రజితపరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల పోటీలలో ప్రతిభ కనబర్చినమహిళలకు బహుమతులనుఅందచేశారు.కార్యక్రమంలో సునీత,సువర్ణప్రమోద,రమ ప్రేమలత మమతా ,ఉమా రాణి,అనిత రాణి జోతి చంద్ర కళ ,రజిత ,అరుణ వినోద ,లూకాస్ ,దేవి రెడ్డి , సల్ల ప్రభాకర్ రెడ్డి ,వి నాగలక్ష్మి,పి పుష్ప ఉష శిరీష జయ వినోద గీతారెడ్డి పుష్పావతి ఇంకా ఝాన్సీ అజిత వరలక్ష్మి బాలమణి సుశీల ఆదిలక్ష్మి స్వాతి స్వప్న పద్మశ్రీ లావణ్య అనిత లూర్దు మేరీ జానకమ్మ దివ్య, పి సుధాకర్ జకీర్ సురేందర్ రెడ్డి నిరంజన్ రావు వి ప్రసాద్ పెద్ద వెంకటరెడ్డి అరవింద్ మీసాల రాములు కేశవరెడ్డి ,పాల్గొన్నారు

# పవర్ లిఫ్టింగ్ ఏషియన్ పోటీల్లో సత్తా చాటిన ప్రణయ్

## మూడు స్వర్ణాలు కైవసం






**తెలంగాణ వీణ, కాప్రా :** పవర్ లిఫ్టింగ్ ఏషియన్ పోటీలలో ఉప్పల్ శేషసాయి నగర్ కు చెందిన యువ లిఫ్టర్ జొన్నపల్లి ప్రణయ్ రాజ్ మూడు స్వర్ణాలు కైవసం చేసుకుని సత్తా చాటారు. ప్రపంచ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి పదవ తేదీ వరకు కిర్గిస్తన్ దేశ రాజధాని బిష్కెక్ నగరంలో పవర్ లిఫ్టింగ్ ఆసియన్ ఓపెన్ ఛాంపియన్షిప్- 2024 పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో పాల్గొన్న ప్రణయ్ రాజ్ అండర్ 19 విభాగం డెడ్ లిఫ్ట్ లో 135 కిలోలు, బెంచ్ ప్రెస్ లో 65 కిలోలు, స్క్వాట్ లో 82.5 కిలోలు మొత్తం 282.5 కిలోల బరువు ఎత్తి మూడు స్వర్ణాలు గెలుపొందారు. ఉప్పల్ లోని శేషసాయి నగర్ లో నివసించే జొన్నపల్లి క్రాంతి రాజు, శశికళ దంపతుల కుమారుడైన ప్రణయ్ రాజ్ ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణయ్ రాజ్ తల్లిదండ్రులు మాట్లాడుతూ డబ్ల్యు.పీ.సీ. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఇంటూరి రేఖ పర్యవేక్షణలో నగర శివారులోని కొల్లూరులో గల వీ.టీ.డీ. ఫిట్నెస్ సొల్యూషన్స్ జిమ్ లో ఈ పోటీల కోసం ప్రత్యేక శిక్షణ పొందాడు అని తెలిపారు. విదేశీ గడ్డపై దేశ, రాష్ట్ర పేరు ప్రతిష్టలు పెంచే విధంగా విజేతగా నిలిచి మన జాతీయ పతాకాన్ని చేబూని స్వర్ణ పతకాలు అందుకోవడం తమకు గర్వంగా ఉందని అన్నారు. ఈ విజయానికి కారణమైన డబ్ల్యు.పీ.సీ పవర్ లిఫ్టింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు ఇంటూరి రేఖ కు కృతజ్ఞతలు తెపారు.



# ప్రధాన రహదారిపై వరద సమస్యకు చెక్

## - రూ.2.30 కోట్ల నిధులు మంజూరు




**తెలంగాణ వీణ / ఉప్పల్,** ఉప్పల్ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఉప్పల్ ప్రధాన రహదారిలో నీటి నిల్వల సమస్య పరిష్కారం కోసం రూ.2.30 కోట్ల నిధులనుకేటాయించినట్టుగా తెలిపారు. ఉప్పల్‌లోని ప్రధాన రహదారిపై సబ్ స్టేషన్ నుంచి ప్రెస్ క్లబ్ వరకు, ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని ఆదిత్య ఆస్పత్రి ప్రాంతంలో రోడ్డుపై వర్షపు నీటి నిల్వలతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టుగా చెప్పారు.ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి ఆదిత్య ఆస్పత్రి ప్రాంతంలో పనులకు రూ. 1.50 కోట్లు, సబ్ స్టేషన్ ప్రాంతంలో పనులకు మరో రూ.80 లక్షల నిధులను కేటాయించినట్టుగా తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

## ఎమ్మెల్యేలు...కృష్ణారావు, అరెకేపూడి గాంధీ





**తెలంగాణ వీణ - కూకట్ పల్లి...** సోమవారం కూకట్ పల్లి మండలానికి సంబంధించి, 266 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ.కూకట్ పల్లి ఎంఆర్ఓ కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, నిరుపేదల ఆడబిడ్డ పెళ్ళికి దేశంలో ఎక్కడా ప్రవేశపెట్టనటువంటి పథకాన్ని మానవతా దృక్పథంతో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని, ఇప్పటికే నియోజకవర్గంలో 18 వేల మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసామని అన్నారు. ఈ విధంగా చెక్కులు అందించే సమయంలో, వారికి భోజన సదుపాయం కల్పించి ప్రతి ఆడబిడ్డని గౌరవించి చెక్కులు ఇచ్చి పంపించేవారమని. కానీ నేడు ప్రభుత్వ సూచన మేరకు ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించాల్సి వచ్చిందని తెలిపారు. మంచి పని చేసినప్పుడు ఎవరినైనా అభినందించాల్సిన అవసరం ఉంటుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 1లక్ష 116 తో సహా తులం బంగారం కూడా అందిస్తే సంతోషిస్తామని అన్నారు. అలాగే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, తామెప్పుడూ ప్రజల పక్షాన్నే ఉంటామని ప్రజల కోసం మంచి చేసే ఏ ప్రభుత్వాన్ని అయినా సమర్థిస్తామని. సంక్షేమమే ధ్యేయం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, పగుడాల శిరీష బాబురావు,ఏమ్ అర్ ఓ స్వామి ..మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు.. తదితరులు పాల్గొన్నారు.

# న్యూ బాలజీ జువెల్లర్స్ షాప్ ప్రారంబోత్సవ కార్యక్రమం లో పాల్గోన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్** చిలుకానగర్ డివిజన్ ఆదర్శ్ నగర్ లో ఈ రొజు న్యూ బాలజీ జువెల్లర్స్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ ,స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ తో కలిసి జువెల్లరీ షాప్ ఓపెంగ్ చేశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

## మొగల్ పుర ఇన్స్ పెక్టర్ పి.నాగదుర్గాప్రసాద్



**తెలంగాణవీణ,హైదరాబాద్ సిటీబ్యూరో:** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలనీ పాతబస్తీ మొగల్ పుర ఇన్స్ పెక్టర్ పి.నాగదుర్గాప్రసాద్ అన్నారు. మొగల్ పుర ఇన్స్ పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనను నగర బిజెపి నాయకుడు , మాజీ వార్డు కమిటీ సభ్యుడు దినేష్ అంబారే మర్యాదా పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్ పెక్టర్ ను దినేష్ శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్స్ పెక్టర్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలకు ఏలాంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తమ ప్రాంతాలలో అనుమానం కల్గిన వ్యక్తులు సంచరించిన అలాంటి వారి వివరాలను వెంటనే పోలీసులకు సమాచారం అందించాలనీ, తద్వారా నేరాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. స్థానికంగా శాంతి భద్రతలకు ఏలాంటి విఘాతం కలిగించిన అలాంటి వారు ఎంతటి వారైనా వదిలేది లేదని అన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి. మల్లేష్ డిమాండ్



**తెలంగాణ వీణ అచ్చంపేట** అచ్చంపేట. గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆరు నెలల పెండింగ్ బకాయిలు చెల్లించాలని అచ్చంపేట ఆర్డీవో కార్యాలయం ముందు కార్మికులు ఆందోళన నిర్వహించారు. అనంతరం అచ్చంపేట డివిజన్ పరిపాలనాధికారి తబితా రాణి కి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో సైతం కార్మికుల వేతనాల కోసం వివిధ రూపాలలో నిరసనలు వ్యక్తం చేసినప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, 34 రోజుల సమ్మె చేసినా స్పందించలేదన్నారు. ఆరు నెలలుగా జీతాలు రాక గ్రామపంచాయతీ కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని,పని భారం ఎక్కువై ఇబ్బంది పడుతున్నారన్నారు. జీవో నెంబర్ 51 ని రద్దుచేసి మల్టీ పర్పస్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు బాలస్వామి, వేమయ్య, సుల్తాన్ ,అంజి ,మహిళా కార్మికులు లక్ష్మమ్మ ,హుస్సేనమ్మ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు .

# నాచారంలోని హెచ్ఎంటి నగర్ లో హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్ ర్యాలీ ప్రారంభించిన ఈటెల రాజేందర్...



**తెలంగాణ వీణ/నాచారం:** మల్కాజిగిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి బీజేపీ జాతీయ నాయకులు మాజీ మంత్రివర్యులు శ్రీ ఈటెల రాజేందర్ గెలుపుకోసం




వారికి మద్దతుగా 1000 బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిం ది.కేంద్రంలో మూడో సారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు మొదటి మెట్టుగా మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానాన్ని గెలిపించి తీరుతామని నాయకులు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఈటెల రాజేందర్ ,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంపాల పద్మారెడ్డి, రవి నాయక్,మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ శ్రీనివాస్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, రాంప్రదీప్, గొరిగే కృష్ణ ,గడ్డం సాయి, తెలంగాణ సంపత్,కాప్రా డివిజన్ అధ్యక్షులు వినోద్, రావు నగర్ డివిజన్ అధ్యక్షులు రమేష్ యాదవ్, మీర్పేట్ కాలనీ అధ్యక్షులు అనుముల మహేష్, నాచారం డివిజన్ అధ్యక్షులు మల్క ప్రకాష్, చిల్కనగర్ డివిజన్ అధ్యక్షులు గొనె శ్రీకాంత్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి మరియు ఉప్పల్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలంలో భద్రాద్రి రాముని సాక్షిగా ఆయన ఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల చిరకాల కోరిక ప్రతి దళిత గిరిజన బడుగు బలహీన మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని అభివర్ణించారు. పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మగౌరవంతో బతకాలి పది మందిలో తలెత్తుకొని నిలబడాలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత భద్రాచలంలో ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని ఇంటి పెత్తనం తమ చేతిలో ఉంటే దానిని చక్కదిద్దే బాధ్యత ఆడ బిడ్డ తీసుకుంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఆడ బిడ్డల పేరుపై మంజూరు చేస్తామని, ఇంటి పట్టా ఆడ బిడ్డల పేరుపై ఉంటుందని అలా ఉన్నప్పుడే ఆ ఇంట్లో పిల్లలు చదువుకుంటారని ఆ కుటుంబం సమాజంలో గౌరవంగా బతకగలదని తమ ప్రభుత్వం నమ్మిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలోనే నేటికీ పేదలు ఉంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రెండేళ్ల పిల్లవాడు ఇప్పుడు పాతికేళ్ల వాడు అయ్యాడని ఆయనకు పెళ్లి అయి పిల్లలు అయ్యే పరిస్థితి వచ్చిందని వారికి సొంత ఇల్లు వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం చెప్పారు. వారు ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్, మోదీ ఓటు అడగాలి..2014 ఎన్నికలకు ముందు డబ్బా ఇల్లు వద్దు... డబుల్ బెడ్‌రూం ఇల్లు ముద్దు.. కోడకు కోడలు పండగ రోజు బిడ్డ అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు గొర్రె మేక పిల్లలు ఎక్కడ కట్టేస్తారంటూ ఇంటిపైన పేదలకు ఉండే కలలపైన కేసీఆర్ వ్యాపారం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సొంత ఇల్లు లేక కిరాయి కట్టలేక గుడిసెలోనో వేరే ఇళ్లలోనో ఉన్న పేదలు కేసీఆర్ ఏదో చేస్తారని ఆశించారని ఒక్కసారి కాదు చెప్పిన కథే సర్పంచి, ఎంపీటీసీ జడ్పీటీసీ రెండు సార్లు ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల ముందు పదేళ్లలో పాటు చెప్పిందే చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మోసాలకు అబద్ధాలకు కాలం చెల్లిందని చెప్పి కేసీఆర్, బీఆర్ ఎస్‌ను బొందపెట్టి తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని అన్నారు. అందుకే తాము ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి భద్రాద్రి రామచంద్రుని ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. పేదలు అర్హులైన వారికే తాము ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని కోటీశ్వరులకు ఇవ్వమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ పథకం ప్రారంభించినా దానిని మొత్తం అమలుచేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని హడావిడిగా ప్రారంభించి అటక మీద పెట్టే ప్రయత్నంచేయమని ఆయన స్పష్టం చేశారు. నాడు ఆకాశమే హద్దుగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు వేయించుకోవచ్చని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు వేయించుకుంటామని ఇందుకు కేసీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలకు హద్దే లేదని ఆయన మంచి మంచి డ్రెస్‌లు వేస్తూ, తియ్యతియ్యని మాటాలు చెబుతారని ముఖ్యమంత్రి విమర్శించారు. 2022 వరకు దేశంలోని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నిలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో పెట్టారని ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వారు ఎక్కడి ఇళ్లు కట్టించారో బీజేపీ నాయకులు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ చెప్పాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న చోట్ల బీజేపీనాయకులు ఓట్లు వేయించుకోవచ్చని అక్కడ తాము ఓట్లు అడగమని అసలు రాష్ట్రంలో బీజేపీ ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. 2022 నాటికి రైతుల








ఆదాయం రెట్టింపు చేస్తామని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని తెలిపారు. కానీ పెట్టుబడి దక్కక లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కనీస మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దుల్లో దీక్షలు చేస్తుంటే నరేంద్ర మోదీ ప్రభుత్వం తుపాకీ తూటాలు పేల్చి రైతులను బలి తీసుకుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. స్విస్ బ్యాంకుల్లో నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, రూ.15 లక్షలు కాదు కదా 15 పైసలైనా వేయలేదని ఆయన విమర్శించారు.

2014 ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ చెప్పారని, అలా చేసినట్లయితే ఈ పదేళ్లలో తెలంగాణకు కనీసం 60 నుంచి 70 లక్షల ఉద్యోగాలు వచ్చేవని ముఖ్యమంత్రి అన్నారు.

92 రోజుల్లోనే....తమ ప్రభుత్వం వచ్చి 92 రోజులు అయిందని, ఈ కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటికే సుమారు 24కోట్ల పైచిలుకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి అన్నారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం బారిన పడుతున్న మహిళలను రక్షించేందుకు యూపీఏ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవులు చేపట్టాక రూ.400 సిలిండర్‌ను రూ.1200 చేశారని, రూ.55గా ఉన్న లీటర్ పెట్రోల్ ధరను రూ.110, రూ.50 ఉన్న లీటర్ డీజిల్ ధరను రూ.వంద చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. పెరిగిన సిలిండర్ ధర భరించలేక గ్యాస్ పొయ్యి పైన పడేసి మహిళలు కట్టెలపొయ్యి వైపు వెళుతుంటే అలా వెళ్లవద్దని భావించి రూ.500కే సిలెండర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించామన్నారు. అధికారంలోకి రాగానే రూ.500కు సిలెండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాను భద్రాచలంలో ఇల్లెందులో పాదయాత్ర చేస్తున్నప్పుడు భట్టి విక్రమార్క ఇతర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నారని భూమి లేని తమ ఇళ్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని తాము కరెంటు బిల్లులు కట్టలేకపోతున్నామని పేదలు తెలపడంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చామని తెలిపారు. అధికారంలోకి రాగానే దానిని అమలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పుడు టీవీ పెట్టుకున్నా, ఫ్యాన్ వేసుకున్నా బిల్లు రాదని, ఆడ బిడ్డలు రూపాయి రూపాయి కూడబెట్టి కరెంటు బిల్లులు కట్టనవసరం లేకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు...

లి భద్రాచలం రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు...లి

కాంగ్రెస్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బలమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్‌కు కమ్యూనిస్టులకు ఎంత వైరుధ్యం ఉన్నా ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినా ఈరోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యకర్తలు ఎన్ని కేసులైనా తట్టుకున్నారని ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకొని నిలబడ్డారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2014, 2018తో పాటు మొన్నటి శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ ఎస్‌కు ఒక్కో సీటు చొప్పునే ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మొదటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదని కేసీఆర్ మాయమాటలకు లొంగలేదని అందుకే ఇందిరమ్మ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే మొదలుపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన అయిదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యే వెంకట్రావు మాజీ ఎమ్మెల్యే పొడెం వీరయ్య కోరారని రాముల వారి ఆలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగారని సీఎం తెలిపారు. గోదావరి ఉప్పొంగి ఏటా భద్రాచలం ఊళ్లోకి ఇళ్లలోకి నీరు వస్తుండడంతో రిటైనింగ్ వాల్ కట్టాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్ణయించి రూ.500 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రజలు కష్టాలు తీర్చాల్సిన బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. సభ అనంతరం పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు.

8యాదగిరిగుట్ట, భద్రాచలం ఆలయాల్లో ముఖ్యమంత్రి పూజలు...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. దంపతులకు ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి భద్రాచలం వెళ్లారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, సీతక్క, శ్రీధర్ బాబు, కొండా సురేఖ, కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ ఒకచోట.. తరగతులు ఇంకోచోట నిర్వహిస్తున్న కార్పొరేట్ కళాశాలల ఆగడాలకు ఇంటర్ బోర్డ్ అడ్డుకట్టవేయాలి

**తెలంగాణ వీణ, కాప్రా :** అడ్మిషన్ ఒకచోట.. తరగతులు ఇంకోచోట నిర్వహిస్తున్న కార్పొరేట్ కళాశాలల ఆగడాలకు ఇంటర్ బోర్డ్ అడ్డుకట్టవేయాలని,రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు లేని జూనియర్ కళాశాలల జాబితాను ఇంటర్మీడియట్ విద్య మండలి ప్రకటించాలని,ఇంటర్ బోర్డ్ అడ్మిషన్ నోటిఫికేషన్ వెలువడక ముందే నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేపడుతున్న కార్పొరేట్,ప్రైవేట్ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి శృతి ఓజా కి ఏ ఐ వై ఎఫ్ బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్య మండలి గుర్తింపు పొందకుండా కార్పొరేట్ (శ్రీచైతన్య, నారాయణ, ఎస్ ఆర్, అవినాష్,రీసోనెన్స్) తదితర కళాశాలలు విచ్చలవిడిగా నడుస్తున్నాయని ఆరోపించారు. నిబంధనలకు అనుగుణంగా విద్యార్థులు అనుమతులు ఉన్న కళాశాలలోనే చేరాలి. కానీ, కార్పొరేట్ కళాశాలల మాయాజాలం కారణంగా విద్యార్థులు అనుమతులు మంజూరు కాని కళాశాలల్లో అడ్మిషన్లు తీసుకోవడం వలన నష్టపోతున్నారని భావిస్తున్నాము. అడ్మిషన్ ఒక చోట... తరగతులు ఒక చోట నిర్వహిస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఈ కార్పొరేట్ కళాశాలలు మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. 2023 విద్య సంవత్సరం లో ఇంటర్ బోర్డు ఎన్ని జూనియర్ కళాశాలలకు అఫిలియేషన్ ఇచ్చిందో వివరాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డ్ అధికారులు, క్రింది స్థాయి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు గుర్తింపు లేని కళాశాలలను కట్టడి చేయడంలో అలసత్వం వహిస్తున్నారని, ఇక కొంతమంది అధికారులు ఆయా కళాశాలల యాజమాన్యం లాలూచీ పడుతున్నారని ఆరోపించారు. ఉమ్మడి హైదరాబాద్




లోని కూకట్ పల్లి, మియాపూర్, మాదాపూర్లోని అయ్యప్ప సొసైటీ, నారాయణగూడలోని ప్రాంత్రాల్లో అనధికార కళాశాలలు యథేచ్ఛగా ఆరోపించారు. అదే విధంగా రాష్ట్రంలో కార్పొరేట్ ,ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించిందని, ఇప్పటికే 10వ తరగతి విద్యార్థుల డేటాను కార్పొరేట్ కళాశాలలు అడ్డదారుల్లో సేకరించి విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్ళి పీఆర్ఓ లు అక్రమంగా అడ్మిషన్ ఫీజుల పేరిట 3 వేల నుండి 10వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ అడ్మిషన్ ప్రక్రియ బోర్డ్ నిబంధనలకు విరుద్ధమైనప్పటికి కార్పొరేట్ విద్యాసంస్థలు యథేచ్ఛగా నిబంధనలను భేకాతరు చేస్తూ తల్లిదండ్రులను, ఇంటర్ బోర్డ్ ను మోసం చేస్తున్నారని వారు అన్నారు. ఇంటర్ బోర్డ్ అనుమతులు లేకుండా రాష్ట్రంలో అనధికార కళాశాలలు నడుస్తున్నాయని సత్వరమే ఇంటర్ బోర్డ్ ఆ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, గుర్తింపు లేని కళాశాలల జాబితా ను విడుదల చేయాలని ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి గా డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టడానికి అన్ని కళాశాలలలో మానసిక నిపుణుల కమిటీలు వేసేలా బోర్డ్ ఆదేశాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ఇంటర్ బోర్డ్ కార్పొరేట్ కళాశాలల ఆగడాలను ఆపాలని, లేనిపక్షంలో బోర్డ్ ఆదేశాలను భేకాతరు చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై దాడులు చేస్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్,రాష్ట్ర సమితి సభ్యులు ఆర్. బాల కృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జునస్వామి జాతర



**తెలంగాణ వీణ,శామీర్ పేట్:** భక్తి శ్రద్ధలతో మల్లికార్జునస్వామి జాతర అలియాబాద్లో కన్నుల పండుగగా జరిగింది. సోమవారం మల్లికార్జునస్వామి కల్యాణం, అగ్నిగుండాలు తొక్కుట, బోనాల ఊరేగింపుతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దాతల సహకారంతో స్వామివారికి పెద్దగొల్ల



గుర్క రాములు, సురేశ్ రెడ్డి వెండి కిరీటం, మీసాలు, పాదుకలు సమర్పించారు. మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా ఆలయాబాద్, లాస్గడి మలక్పేట, జగ్గంగూడ, బాబాగూడ, పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దగొల్ల గుర్క రాములు, సంఘం అధ్యక్షుడు చీర్ల రాములు, ఎంపీటీసీలు శ్రీనివాస్ యాదవ్, అశోక్, మాజీసర్పంచ్లు కుమార్ యాదవ్, ఎల్లయ్య, రైతుబంధు మాజీ అధ్యక్షుడు కంటం కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, రాజు, గొల్లకురుమలు, భక్తులు పాల్గొన్నారు.

11ఎస్ఎంపిటి1: అగ్నిగుండాలు తొక్కుతున్న పూజారులు, శివసత్తులు.

11ఎస్ఎంపిటి2 : స్వామివారికి కిరీటం, మీసాలు, పాదుకలు సమర్పిస్తున్న పెద్దగొల్ల, దాతలు.

## దళిత క్రైస్తవులకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్



**తెలంగాణ వీణ/ఓయూ:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆటగడుగున దళిత క్రైస్తవులకు ద్రోహం చేయడం కాకుండా గత మూడు నెలలుగా దళిత క్రైస్తవులపై దాడులు చర్చిల కూల్చివేత కాల్చివేత జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించకపోవడం క్రైస్తవ మైనార్టీ కమిషన్ చైర్మన్ పదవి సైతం తన సామాజిక వర్గానికి తెలంగాణ కానివాడికి కట్టబెట్టడం దుర్మార్గమని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ ముఖ్యమంత్రి పై ధ్వజమెత్తారు సోమవారం ఆర్ట్స్ కాలేజ్ ఎదురుగా మార్చి 14న మహబూబ్నగర్ అంబేద్కర్ కళానిలయంలో దళిత క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జరిగే దళిత క్రైస్తవ గర్జన సభ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో సుమారు కోటి మంది ఉన్న దళిత క్రైస్తవుల సత్తా ఏమిటో నిరూపిస్తామని 17 పార్లమెంటు స్థానాల్లో దళిత క్రైస్తవులను పోటీలో నిలబెడతామని ఆయన ప్రకటించారు

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**తెలంగాణవీణ, కాప్రా :** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. కాప్రా సర్కిల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీలోకి వరుసగా చేరికల పరంపర కొనసాగుతొంది. ఏఎస్ రావునగర్, చర్లపల్లి డివిజన్ పరిధిలోని భగత్ నగర్,విరాట్ నగర్, జైజవాన్ కాలనీ,భవాని నగర్ కాలనీ,బీజేఆర్ కాలనీలోని వందలాధి బీఆర్ఎస్



పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలతో స్వాగతం పలికారు.నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్లాధి రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభయహస్తం ఆరు గ్యారంటీల అమలుకై ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరుతులన్నట్లు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, అట్లూ రయ్య, పెద్దినాగరాజు, మాజీ కార్పొరేటర్ దన్ పాల్ రెడ్డి, నాగిళ్ల బాల్ రెడ్డి ,సీత రామ్ రెడ్డి , గోపాల్ యాదవ్,నిర్మల, రాజు ,ప్రసాద్, పెద్ది శ్రీనివాస్, భవాని ,ఉషారాణి, నాయకులు పాల్గొన్నారు

## టి ఎన్ వీ ఎస్ 10వ ఆవిర్భావ దినోత్సవం



**తెలంగాణ వీణ/ఓయూ:** తెలంగాణ నవ నిర్మాణ్ విద్యార్థి సేన ( టి ఎన్ వీ ఎస్) 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు టికే శివ ప్రసాద్ (ఓయూ జేఏసీ అధ్యక్షులు) అధ్వర్యంలోఉస్మానియ యూనివర్సిటీలో విద్యార్థులతో కలిసి జెండా ఎగరవేసి అనంతరం వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చింతల పవన్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుర్గ, ఇస్మాయిల్, రవి పటేల్, ప్రవీణ్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రైయివేటు హాస్టల్ల పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు



**తెలంగాణవీణ , కాప్రా :** కాప్రా సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ప్రైయివేటు హాస్టళ్లపై తగిన చర్యలు తీసుకోవానలి కోరుతూ సంఘసేవకుడు గద్ద క్రాంతి కిషోర్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఏ ఎస్ రావు నగర్,చర్లపల్లి,నాచారం డివిజన్లలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ప్రయివేటు హాస్టళ్లు ఏలాంటి అనుమతులు లేకుండా బాయ్స్,వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ పేరిట కొనసాగుతున్న దందాపై తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. రెసిడెన్సీ అనుమతులలో కమర్షియల్ హాస్టళ్లను ఏర్పాటు చేసుకొని బారి మొత్తంలో ప్రభుత్వా ఆదాయానికి గండి కొడుతున్నారనీ, వెంటనే ఈ హాస్టళ్ళ వ్యవహారంపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# చర్లపల్లిలో బస్తీ దవఖాన ప్రారంభం



**తెలంగాణవీణ, కాప్రా :** కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ లయన్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను సోమవారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.పేదలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైధ్యాధికారీ రఘునాధ్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలు పాల్గొన్నారు. బస్తీ దవాఖానను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తెలిపారు. ఇక్కడి ఆసుపత్రిలో వైద్య పరీక్షలతో పాటు మందులను ఉచితంగా పొందే అవశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్, డాక్టర్ జోహాన్స వైద్య సిబ్బంది, పార్టీల నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు

# పెండింగ్ రోడ్డు పనులుపై కార్పొరేటర్ ధర్నా

**తెలంగాణవీణ, మల్కాజిగిరి :** మౌలాలీ డివిజన్ ఆర్టీసీ కాలనీ ప్రధాన రోడ్డు పనులు ప్రారంభించి ఆరునెలలు కావస్తున్నా ఏందుకు పూర్తి చేయడం లేదని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునితాశేఖర్ యాదవ్ ధర్నా నిర్వహించారు. ఆర్భాటంగా రోడ్డు తవ్వి ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కల్పిస్తున్నా



అధికారులు పట్టించుకోవటం లేదని ఆరొపించారు. ఈ మేరకు సోమవారం రోడ్డును పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కాలనీమహిళలతో కలిసి ధర్నా చేపట్టారు. అయితే సదరు కాంట్రాక్టర్ బిల్లుల పెండింగ్ సాకుతో పనులను ప్రారంభించి చేపట్టకపోవటం వల్ల ఇక్కడి రోడ్డుపై వచ్చిపోయే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పనులను ప్రారంభించి పూర్తి చేయకపోవటంపై మండిపడ్డారు. బిల్లులు సాకుతో పనులను నిలిపివేయటమేమిటని ప్రశ్నించారు. మరమతుల పేరుతో రోడ్డు తవ్వి నెలలు గడుస్తుండటంతో పాఠశాలలకు వెళ్ళాలంటే విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విబాగం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇక్కడి రోడ్డు అస్తవ్యస్తంగా మారిందన్నారు .వెంటనే ఇక్కడి రోడ్డు పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## బుద్ధ భూమి పుస్తకాలను పంపిణీ చేసిన కమల రాణి కొచ్చర్ల





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో మహిళలకు బుద్ధ భూమి పుస్తకాలను బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ శరణ బోధి ఆసుపత్రి నిర్వాహకురాలు యోగ ట్రైనర్ కొచ్చర్ల కమల రాణి బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమల రాణి మాట్లాడుతూ బుద్ధ భూమి పుస్తకాలను చదివితే బుద్ధుడి చరిత్ర క్షుణ్ణంగా తెలియడంతో పాటుగా మనసు ప్రశాంతత ఉంటుందని పేర్కొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన బుద్ధుడి పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. మంచి మంచి పుస్తకాలను చదివితే మెదడు చురుగ్గా పనిచేయడంతో పాటు ఇతరులకు సేవ చేయాలని ఆలోచన సైతం కలుగుతుందని అన్నారు. సేవ చేయడంలోనే ఎంతో తృప్తి ఉందని దీనిని ప్రతి ఒక్కరు గమనించి ఎంతో కొంత సేవ కార్యక్రమాలు చేస్తే ప్రజలు హర్షించడం జరుగుతుందని కొచ్చర్ల కమల రాణి పేర్కొన్నారు. కార్యక్రమం ఆనంతరం బుద్ధ భూమి పుస్తకాలను అందుకున్న వారు కమల రాణికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటుగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రికి జరిగిన అవమానంపై ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం

**ముఖ్యమంత్రి తక్షణం దళిత జాతికి క్షమాపణ చెప్పాలి - గుడిలో కూర్చోబెట్టే విధానమే కుట్రలో భాగము!**
**గుడిలో కూర్చోబెట్టే విధానము వివక్షతకు నిదర్శనం.**
**బాధ్యులపై తక్షణం చర్యలు తీసుకోవాలి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి, అరెస్టు చేయించాలి**

**యాదాద్రి:** యాదాద్రి దేవాలయంలో పూజల సందర్భంగా ముఖ్యమంత్రి దంపతులతో పాటు సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లను గౌరవంగా ఎత్తయిన కుర్చీలపై కూర్చోబెట్టి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను అవమానకరంగా తక్కువ ఎత్తయిన పీటలపై కూర్చోబెట్టడం వివక్షకు నిదర్శనం. దళిత సామాజిక వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను దేవుడి సాక్షిగా,ముఖ్యమంత్రి సమక్షంలో ఘోరంగా అవమానించడం బాధాకరం.ఇది యావత్ దళిత జాతికి జరిగిన అవమానం. అణగారిన వర్గాలపై కాంగ్రెస్ ది కపట ప్రేమ అని, కాంగ్రెస్ కు దళితులపై ఎలాంటి ప్రేమలేదని తేటతెల్లమైంది. ముఖ్యమంత్రి తక్షణం దళిత జాతికి క్షమాపణ చెప్పాలి. సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి గారికే జరిగిన ఈ ఘోర అవమానానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. దీనిపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ వెంటనే స్పందించాలి. అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. బాధ్యులను అరెస్ట్ చేయించాలి.

## కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడింది డా.ఆర్ ఎస్ప్రవీణ్ కుమార్

**ఉపముఖ్యమంత్రి మల్లు భట్టికి జరిగిన అవమానాన్ని ఖండిస్తున్న**



**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** దళిత సామాజిక వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను దేవుడి సాక్షిగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఘోరంగా అవమానించి,కాంగ్రెస్ తన నిజ స్వరూపం బయటపెట్టిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఇది యావత్ దళిత జాతిని అవమానించినట్లు...నిత్యం ఇందిరమ్మ రాజ్యం,ప్రజా పాలన,ఆరు గ్యారంటీలంటూ ఉదరగొడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ పాపం చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను అవమానించారని ప్రశ్నించారు.తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.యాదాద్రి దేవాలయంలో పూజల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులతో పాటు సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లను గౌరవంగా ఎత్తయిన కుర్చీలపై కూర్చోనబెట్టి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను అవమానకరంగా తక్కువ ఎత్తయిన పీటలపై కూర్చోబెట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేద ప్రజలంటే గౌరవం లేదన్న ఆయన జన్వాడలో దళితులపై దాడి జరిగితే ఖండించలేదని విమర్శించారు.గురుకులంలో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు వరుస ఆత్మహత్యలు చేసుకొని చనిపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. మృతుల కుటుంబాలను ముఖ్యమంత్రి పరామర్శించలేదన్న ఆయన ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పేద వర్గాలపై ఓట్ల కోసం కపట ప్రేమ ఒలకబోస్తుంది తప్ప,నిజంగా దళితులపై ప్రేమలేదని, విద్వేషం ఉందని ఆరోపించారు.అధికారిక పర్యటనలో ప్రోటోకాల్ పాటించకుండా దళితులను అవమానించడం దారుణమన్నారు.

# నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని, పెద్ద ఎత్తున పేదలకు జకాత్, ఫిత్రా పేరుతో దానధర్మాలు చేస్తారని గుర్తు చేశారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయన్నారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని గుర్తుచేశారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు.

## రైల్లో సీటు కోసం గొడవ.. వ్యక్తి కాలర్ పట్టుకొని దుర్భాషలాడిన తల్లీకూతుళ్లు..



**న్యూఢిల్లీ:** రైలు ప్రయాణం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ఎంతో సౌకర్యవంతంగా ప్రయాణించే వెసులుబాటు ఒక్క రైల్లో మాత్రమే ఉంటుంది. అయితే, రద్దీ కూడా అదే స్థాయిలో ఉంటుంది. ధర తక్కువగా ఉండటంతో తక్కువ దూరానికి సైతం చాలా మంది రైలు సర్వీసు లనే అనుసరిస్తుంటారు. దీంతో ప్రయాణికుల మధ్య చిన్నచిన్న గొడవలు చోటు చేసుకుం టుంటాయి. తాజాగా తల్లీ కుమార్తె సీటుకోసం ఓ వ్యక్తితో గొడవ పడుతున్న వీడియో ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది. రైల్లో పై సీట్లో కూర్చున్న వ్యక్తితో ఆ తల్లీ కూతుళ్లు గొడవకు దిగారు. అతడి కాలర్ పట్టుకొని దుర్భాషలాడారు.

డెహ్రాడూన్-గోరఖ్‌పూర్ ట్రైన్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. అక్కడే ఉన్న కొందరు ప్రయాణికులు ఈ గొడవను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయగా.. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

## అకస్మాత్తుగా ఎత్తు కోల్పోయిన విమానం.. 50 మంది ప్రయాణికులకు గాయాలు

**సిడ్నీ:** ఆకాశంలో ఎగురుతున్న విమానం అకస్మాత్తుగా ఎత్తు కోల్పోయింది. విమానంలోని ప్రయాణికులు చెల్లాచెదురుగా పడ్డారు. సుమారు 50 మంది గాయపడ్డారు. పరిస్థితి సీరియస్‌గా ఉన్న పది మందిని అనంతరం హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. సోమవారం చిలీ




దేశానికి చెందిన ఎయిర్‌లైన్ సంస్థ లాటమ్ విమానం ఆస్ట్రేలియాలోని సిడ్నీ నుంచి న్యూజిల్యాండ్‌లోని ఆక్లాండ్‌కు బయలుదేరింది. గాలిలో ఎగురుతున్న విమానం ఉన్నట్టుండి ఎత్తు కోల్పోయింది. దీంతో భారీగా కుదు పులకు గురైంది. విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది తమ సీట్ల నుంచి ఎగిరిపడ్డారు. కొందరు విమానం రూఫ్‌కు గుద్దుకున్నారు. ఈ సంఘటనలో సుమారు 50 మంది ప్రయాణికులు గాయపడ్డారు. కాగా, ఆ విమానం సోమవారం సాయంత్రం ఆక్లాండ్ ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. తీవ్రంగా గాయపడి పరిస్థితి సీరియస్‌గా ఉన్న ఏడుగురు ప్రయాణికులు, ముగ్గురు సిబ్బందిని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. విమానం ఫ్లోర్‌లో రక్తం మరకలు కనిపించాయని, తాము చాలా భయాందోళన చెందామని కొందరు ప్రయాణికులు తెలిపారు. మరోవైపు సాంకేతిక సమస్య వల్ల విమానం ఎత్తు కోల్పోయి భారీ కుదుపులకు గురైందని లాటమ్ ఎయిర్‌లైన్స్ పేర్కొంది.


## తాబేలు మాంసం తిని 9 మంది దుర్మరణం.. 78 మందికి అస్వస్థత



**న్యూఢిల్లీ:** తాబేళ్లను చాలా మంది ఐశ్వర్యానికి ప్రతీకగా భావిస్తారు. ఇంట్లో ఒక తాబేలును పెంచితే సిరి సంపదలు కలిసొస్తాయని నమ్ముతారు. వాళ్లు అంత పవిత్రంగా చూసే తాబేళ్లను కొంత మంది మాత్రం ఆహారంగా తీసుకుం టుంటారు. అయితే ఇటీవల తాబేలు మాంసం తిని 9 మంది దుర్మరణం పాలైన విషాద ఘ టన ఆఫ్రికా దేశమైన టాంజానియాలోని జాంజిబార్‌లో చోటుచేసుకుంది. మరో 78 మంది అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. తూర్పు ఆఫ్రికా దేశం టాంజానియాలో సాధారణంగా సముద్ర తాబేళ్లను తింటుంటారు. ఇక్కడ లభించే సముద్ర తాబేళ్ల మాంసానికి మాంచి డిమా ండ్ కూడా ఉంటుంది. చుట్టుపక్కల దేశాల వాళ్లు కూడా తాబేలు మాంసం కోసం టాం జానియా వెళ్తుంటారు. పలు రకాల ఫ్లేవర్లలో టేస్టీటేస్టీ తాబేలు మాంసాన్ని ఇక్కడ అమ్ము తుంటారు. ఈ క్రమంలో ఒక షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. సముద్ర తాబేలు మాంసం తిని 9 మంది మరణించారు. మరో 78 మంది ఆస్పత్రి పాలయ్యారు. ఈ షాకింగ్ ఘటనతో ఒక్కసారిగా తూర్పు ఆఫ్రికా ఉలిక్కిపడింది.

అస్వస్థతకు గురైన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. కాగా, ఈ ఘటనకు కారణం ఏమై ఉంటుందనే దానిపై దర్యాప్తు జరుగుతోంది. ఇదిలావుంటే తాబేలులో కిలోనిటాక్సియం అనే పదార్థం ఉంటుందని, దానివల్ల ఫుడ్ పాయిజనింగ్ జరిగి ఈ విషాదం చోటుచేసుకుని ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

## వనం వీడి జనంలోకి జింక.. డీర్ పార్క్‌కు తరలించిన అధికారులు



**రాజన్న సిరిసిల్ల :** వనం వీడి ఓ జింక జనారణ్యంలోకి ప్రవేశించింది. వీధి కుక్కలు తరిమేయడంతో ఓ జింక ప్రాణ భయంతో ఓ ఇంట్లో దూరింది. వివరాల్లోకి వెళ్తే.. గంభీరా వుపేటమండల కేంద్రంలోని దోసలగూడెం కాలనీ రాగుల కిషన్ ఇంట్లోకి సోమవారం ఉద యం అనూహ్యంగా జింక పరిగెత్తుతూ వచ్చి చేరింది. వీధి కుక్కలు వెంబడిస్తుండగా కాలనీ వాసులు అందరూ చూస్తుండగానే ప్రాణ రక్షణ కోసం వారి ఇంట్లోకి వచ్చి చేరింది. అప్పటికే జింక నోటి నుంచి రక్తస్రావం కావడంతో పాటు వెన్నుపై గాయాలు ఉన్నాయి. వారి ఇంట్లో నుంచి జింక బయటకు పారిపోకుండా గేటు, తలుపులు మూసి యజమానులు కాపలా కాశారు. స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ రామ్మోహన్ అక్కడికి చేరుకొని ఫారెస్ట్ అధికారులకు తెలియజేశారు. ఇంట్లో బంధించిన జింకను ఎస్ఐ రామ్మోహన్ సమక్షంలో స్థానికులు ఫారెస్ట్ సెక్షన్ అధికారి మంజులకు అప్పగించారు. తీవ్ర గాయాలైన జింకకు చికిత్స చేసిన అనంతరం కరీంనగర్ డీర్ పార్కు తరలిస్తామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

## కుమార్తె గొంతు కోసి చంపిన ప్రొఫెసర్.. ఆ తర్వాత ఆత్మహత్య

**చండీగఢ్:** యూనివర్సిటీలో ప్రొఫెసర్ అయిన వ్యక్తి తన కుమార్తె గొంతు కోసి హత్య చేశాడు. ఆ తర్వాత అతడు కూడా గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యూనివర్సిటీలోని ఆ ప్రొఫెసర్ ఆఫీస్‌లో ఇద్దరి మృతదేహాలను భార్య గుర్తించింది. హర్యానాలోని హిసార్ జి ల్లాలో ఈ సంఘటన జరిగింది. 35 ఏళ్ల సం దీప్ గోయల్ 2016 నుంచి హిసార్‌లోని లాలా లజపత్ రాయ్ యూనివర్సిటీ ఆఫ్ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాడు.

# ఎట్టి పరిస్థితుల్లో 'చింద్వారా'ను వీడబోం.. స్పష్టం చేసిన కమల్‌నాథ్

**మధ్యప్రదేశ్ :** మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత కమల్ నాథ్‌తమ కంచుకోట అయిన చింద్వారా లోక్‌సభ నియోజకవర్గాన్ని ఎట్టి పరిస్థితుల్లో వీడబోమని స్పష్టంచేశారు. కమల్‌నాథ్ కుమారుడు నకుల్‌నాథ్ ఈసారి చింద్వారా నుంచి కాకుండా జబల్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతుండటంతో ఇవాళ ఆయన స్పష్టత ఇచ్చారు. తన కుమారుడు నకుల్ జబల్ పూర్ నుంచి పోటీ చేయాలని అనుకోవడం లేదని, చింద్వారా తను పోటీ చేస్తాడని కమల్‌నాథ్ చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో అయినా చింద్వారాను తాము వదిలిపెట్టబోమని స్పష్టంచేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలో చేరిన నేతలు తమ అభీష్టం మేరకే పార్టీ మారారని కమల్‌నాథ్ మీడియా అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాగా, చింద్వారా లోక్‌సభ నియోజకవర్గం కమల్‌నాథ్‌కు కంచుకోట. 1980 నుంచి తొమ్మిదిసార్లు ఆయన లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన కుమారుడు నకుల్ నాథ్ ఒకసారి గెలిచారు. 1980, 1984, 1989, 1991, 1998, 1999, 2004, 2009, 2014లో కమల్ నాథ్ గెలుపొందారు. 1997లో ఒకసారి మాత్రమే కమల్ నాథ్ ఓడిపోయారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం సుందర్ లాల్ పాట్వా చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. 2019లో కమల్ నాథ్ కుమారుడు నకుల్ నాథ్ బరిలోకి దిగారు. 37,536 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ సారి కూడా తాను చింద్వారా నుంచి బరిలోకి దిగుతానని నకుల్ నాథ్ ప్రకటించారు. ఇంతలో



అతను జబల్‌పూర్ నుంచి బరిలో దిగాలనుకుంటున్నాడని రూమర్స్ రావడంతో కమల్ నాథ్

# కరీంనగర్ వేదికగా పార్లమెంట్ ఎన్నికల కదనరంగంలోకి కేసీఆర్

## : వినోద్ కుమార్

**కరీంనగర్ :** కరీంనగర్ వేదికగా జరగబోయే బీఆర్ఎస్ కదనభేరికి భారీగా కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 12న సాయంత్రం 4 గంటల సమయంలో ఎస్ఆర్ఆర్ మైదానం నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. కదనభేరి బహిరంగ సభ వేదిక నుంచి వినోద్ కుమార్ మీడియాతో మాట్లా డారు. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించాలంటే బీఆర్ ఎస్‌ను గెలిపించాలి. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినట్లే.. గత పదేండ్లలో కేంద్రంపై పోరాటం చేసి తెలంగాణ హక్కులను సాధించుకున్నాం. ఇది తెలంగాణ ప్రజలకు తెలుసు. ఢిల్లీలో బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ ఉంది. మరి బీఆర్ఎస్ ఎంపీలు ఎందుకు అని కొందరు ప్రశ్నిస్తున్నారు. వారికి ధీటుగా సమా ధానం కేసీఆర్ చెప్తారు. ఎందుకంటే గులాబీ జెండా ఎంపీలు



పార్లమెంట్‌లో తమ గళాన్ని విప్పి ఎన్నో సాధించుకున్నారు. ఇప్పుడు మరింత అవశ్యకత ఉన్నది. తెలంగాణ స్పృహ, సోయి ఉండాల్సిన ఎంపీలు ఢిల్లీలో ఉండాల్సిన అవసరం ఉందని వినోద్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటింది. మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగి.. మూడు నెలలు గడుస్తున్నా.. ఇంకా పనులు మొదలు పెట్టలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా గెలిచి ఉంటే, కేసీఆర్ సీఎం అయి ఉంటే.. మేడిగడ్డలో కుంగిన పిల్లర్ల వద్ద పనులు మొదలు పెట్టి.. పూర్తి చేసేవారు. మిడ్ మానేరు, ఎల్ఎండీ నింపుకుని పంట పొలాలకు నీళ్లు ఇచ్చేవాళ్లం. తెలంగాణ గుండెతోని ఆలోచిస్తేనే తెలంగాణ సమస్యలు అర్థమవుతాయి. ప్రజలకు ఏది అత్యవసరం అనేది ఆలోచించాలి. పంట పొలాలు ఎడిపో తుంటే రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కొంతమంది రైతు లు ఎండిపోతున్న పంటకు నిప్పు పెడుతున్నారని తెలిసింది. ఏడుపు వస్తున్నది. ఎందుకు ఈ తెలంగాణకు గోస. కేసీఆర్ ఉంటే అడ్డు పడైనా నీళ్లు తీసుకోచ్చేవారని రైతులు అంటు న్నారని వినోద్ కుమార్ తెలిపారు. వంద రోజుల పరిపాలనలో సాగునీరు ఇవ్వలేకపోయింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుబంధు రైతుకు అవసరం ఉన్నప్పుడు ఇవ్వాలి. మరి రైతులకు రైతు బంధు పంపిణీలో, నీళ్ల పంపకాల్లో ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయాలపై రేపు కేసీఆర్ బహిరంగ సభలో ప్రస్తావిస్తారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి.. తెలంగాణ గొంతు వినిపించాలి. రేపటి సభకు సిరిసిల్ల, హుస్నాబాద్, మానకొండూరు, వేములవాడ, చొప్పదండి, హుజురాబాద్, కరీ ంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, అభి మానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను దిగ్విజయం చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

# రెండో విడత దళితబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి.. గన్‌పార్కు వద్ద లబ్దిదారుల ధర్నా

**హైదరాబాద్ :** రాష్ట్రంలో రెండో విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి గ్రౌండింగ్ అయిన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని గన్ పార్క్ వద్ద రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్, రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోగిల మహేష్, సమ్మయ్య మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కావస్తున్న రెండో విడత దళిత బంధు నిధులు జమ చేయకపోవడం దారుణమన్నారు. ఈ నెల 12వ తేదీన జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో జిల్లా కలెక్టర్ల అకౌంట్‌లో ఉన్నటువంటి డబ్బులను రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి వారికి న్యాయం చేయాలన్నారు. వివిధ దశలలో శాంతియుత మార్గాల ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతోనే గన్ పార్క్ వద్ద ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

రేపటి కేబినెట్‌లో స్పష్టమైన ప్రకటన చేసి అలాగే దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఏ సంక్షేమ పథకానికైనా చట్టరూపం తీసుకువచ్చేలా నూతన ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే పార్లమెంటు ఎన్నికలే ఎజెండాగా దళిత బంధు లబ్ధిదారులందరూ కార్యాచరణను సిద్ధం చేసుకోవాల్సి వస్తుందని వారు తెలిపారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గం వర్గానికి 100 మంది దళిత బంధు లబ్ధిదారులు నామినేషన్ వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు కోఆర్డినేటర్ మడికొండ రమేష్, కావేరి చిన్ని కృష్ణ, రాష్ట్ర నాయకులు బోనగిరి శ్రీనివాస్, బాలనర్సు, ఎలకంటి దేవయ్య దర్శనాల సంజీవ, ఏకు కార్తీక్, కోట ప్రమోద్, రాంబాబు, బియ్యం శ్రీను, జన్నారపు శ్రీనివాస్, ఆరెందుల




కుమార్, తోగరు అశోక్, చంటి భద్రయ్య, జనగాం రవీందర్, కనకం రంజిత్, దేపాక శ్రీరామ్, గంగర్ల వెంకటేశ్వర్లు, పూసల నరసింహారావు, సాంబశివరావు, రూపేష్, మధు, మాఊరి వెంకన్న, కావేరి సూరయ్య, వివిధ జిల్లాల దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మార్కెట్లోకి శాంసంగ్ గెలాక్సీ ఏ55 అండ్ గెలాక్సీ ఏ35 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

**న్యూఢిల్లీ:** దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ శాంసంగ్ భారత్ మార్కెట్లో తన శాంసంగ్ గెలాక్సీ ఏ55 5జీ, శాంసంగ్ గెలాక్సీ ఏ35 5జీ ఫోన్లను సోమవారం ఆవిష్కరించింది. ఈ రెండు ఫోన్లూ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ తోపాటు 6.6 అంగుళాల అమోలెడ్ స్క్రీన్, 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరాలతో వస్తున్నాయి. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ వన్ యూఐ 6.1 వర్షన్‌పై





ఈ ఫోన్లు పని చేస్తాయి. ఫోర్ జనరేషన్స్ ఆండ్రాయిడ్ అప్‌డేట్స్, ఐదేండ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ అందిస్తాయి. 25 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నాయి. ర్యామ్ కం స్టోరేజీ ఆప్షన్లు ఇలా శాంసంగ్ గెలాక్సీ ఏ55 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ,

మంగళవారం, మార్చి 12 2024

తెలంగాణ వీణ


నిజం నిగ్గు తేలుద్దాం..

జనరల్

NEWS 6

# నీటి కటకటతో ఫ్రెండ్‌కు పిల్లనివ్వడం లేదు.. సమస్య పరిష్కరించాలని రాహుల్‌కు నెటిజన్ రిక్వెస్ట్..!

**కర్ణాటక:** కర్ణాటక రాజధాని బెంగళూరులో నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. టెక్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా పేరొందిన నగరంలో రిజర్వాయర్లు వేసవికి ముందు ఎండిపోయాయి. ప్రస్తుతం నగరంలో తాగునీటి కటకటపై కాంగ్రెస్ సర్కారు ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే ప్రజలకు నీటి వాడకం విషయంలో సూచనలు చేసింది. మరో వైపు నగర వాసులు నీటి కోసం ట్యాంకర్లను కొనుగోలు చేయాల్సి వస్తున్నది. ట్యాంకర్లు కొనుగోలు చేసేందుకు భారీగా ధరను చెల్లించాల్సి వస్తున్నది. మరో వైపు సమస్యను పరిష్కరించాలని ఓ వ్యక్తి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ట్యాగ్ చేస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు.ప్రస్తుతం పోస్ట్ వైరల్‌గా మారింది. నరేంద్ర వ్యక్తి ఎక్స్(ట్విట్టర్)లో 'రాహుల్ గాంధీజీ దయచేసి బెంగళూరులో నీటి సంక్షోభాన్ని ముగించేందుకు చర్యలు తీసుకోండి. బెంగళూరులో ఐటీ ఇండస్ట్రీలో పని చేస్తున్న నా స్నేహితుడు ఇటీవల తన అనుభవాన్ని పంచుకున్నాడు. అతను పెళ్లి చేసుకునేందుకు అమ్మాయి కోసం చూస్తున్నాడు. కానీ, బెంగళూరులో నీటి సమస్య కారణంగా అతన్ని పెళ్లి చేసుకునేందుకు ముందుకురావడం లేదు' అంటూ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం బెంగళూరులో నీటి కొరతపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు.గత మూడు నాలుగు దశాబ్దాల్లో కర్ణాటకలో ఇంత తీవ్రమైన కరువు కనిపించలేదన్నారు. గతంలో కరువు ఏర్పడిందని.. ఇంత పెద్ద సంఖ్యలో తాలూకాలను కరువు పీడిత ప్రాంతాలుగా ఎన్నడూ ప్రకటించలేదన్నారు. కావేరి నదీజలాలు సరఫరా అవుతున్నాయన్నారు. బెంగళూరులో దాదాపు 13,900 బోర్‌వెల్స్‌లో



6,900 బోర్‌వెల్‌లు పనిచేయడం చెప్పారు. పరిస్థితులు అదుపులోకి తెస్తున్నామని.. నీటి సరఫరా చేసేందుకు ట్యాంకర్లను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.

# రాజ్యాంగాన్ని మార్చాలన్న బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై స్పందించిన ఖర్గే

## : అనంత్ హెగ్డేపై వేటుకు డిమాండ్

**న్యూఢిల్లీ:**రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీకి లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అందించాలని కర్నాటక బీజేపీ ఎంపీ అనంత్ కుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎంపీపై చర్యలు చేపట్టాలని పాలక పార్టీని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్రంలో పాలక కాషాయ పార్టీ రాజ్యాంగాన్ని పూర్తిగా అంగీకరించలేదని, రాజ్యాంగంపై ఆ పార్టీ ఎంపీ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని బీజేపీ పూర్తిగా అంగీకరించకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదని ఓ వైపు ప్రధాని చెబుతుండగా, రాజ్యాంగాన్ని మార్చేందుకు మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమని చెప్పాలని తమ పార్టీ సభ్యులను ఆయన కోరుతున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చడంపై సాధారణ వ్యక్తులు మాట్లాడటం లేదని, బీజేపీ ఎంపీలు, ముఖ్య నేతలే మాట్లాడుతున్నారని ఆరోపించారు.పార్టీ విధానాలకు వ్యతిరేకంగా అనంత్ కుమార్ హెగ్డే మాట్లాడితే తక్షణమే ఆయనను పార్టీ నుంచి బహిష్కరించాలని ఖర్గే బీజేపీని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల బీజేపీకి విశ్వాసం ఉంటే అలాంటి వ్యక్తులను పార్టీ నుంచి తొలగించాలని, వారికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు



నిరాకరించాలని ఖర్గే కోరారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడం గురించి మాట్లాడే మోదీ తమ పార్టీ నేతలు చేసే అలాంటి వ్యాఖ్యల పట్ల మాత్రం మౌనం దాల్చుతారని కాంగ్రెస్ చీఫ్ మండిపడ్డారు.

# దక్షిణ అమెరికాలో 1200 ఏళ్ల నాటి పురాతన సమాధి.. భారీగా నిధులు వెలుగులోకి

**న్యూఢిల్లీ:**దక్షిణ అమెరికాలోని పనామా సిటీలో పురాతన నాగరికతకు చెందిన ఆనవాళ్లు బయటపడ్డాయి. సుమారు 12 శతాబ్దాల నాటి సమాధిని తవ్వుతుండగా భారీ ఎత్తున బంగారం, విలువైన వస్తువులు బయటపడ్డాయి. దాంతో శాస్త్రవేత్తలే షాక్‌కి గురయ్యారు. పనామా సిటీకి సుమారు 110 మైళ్ల దూరంలోగల ఎల్‌కానో ఆర్కియాలాజికల్ పార్క్ వద్ద తవ్వకాలు జరుపుతుండగా ఈ నిధి వెలుగులోకి వచ్చింది.తాజాగా బయటపడ్డ ఈ భారీ సమాధిలో పెద్దఎత్తున బంగారు నిధితోపాటు చాలా మృతదేహాల అవశేషాలు కూడా ఉన్నాయి. ఇది అమెరికాలోకి యూరోపియన్‌ల రాకకు ముందు జీవించిన స్థానిక తెగల జీవితాలను గురించి తెలియజేస్తోంది. ఈ సమాధి ఒక ముఖ్యమైన చారిత్రక సాంస్కృతిని ఆవిష్కరిస్తుందని చెప్పొచ్చు. ఆ సమాధిలో బంగారు శాలువా, బెల్టులు, ఆభరణాలు, తిమిగలం పళ్లతో చేసిన చెవి పోగులు, విలువైన వస్తువులు ఉన్నాయని పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ జూలియా మాయో వెల్లడించారు.సమాధిలో సుమారు 32 మృతదేహాల అవశేషాలను గుర్తించినట్లు మాయో తెలిపారు. ఆ సమాధి కోకల్ సంస్కృతికి చెందిన ఉన్నత వర్గం ప్రభువుదిగా పురావస్తు శాఖ పరిశోధకులు భావిస్తున్నారు. నాటి ఆచారం ప్రకారం.. ఉన్నత వర్గం ప్రభువు మరణిస్తే ఇలా ఈ 32 మందిని బలిచ్చి, విలువైన వస్తువులు, ఆభరణాలు పాతిపెట్టి ఉంటారని వారు అనుమానిస్తున్నారు. అయితే ఆ వ్యక్తుల సంఖ్య కచ్చితంగా ఎంత అనే దానిపై మాయో చెప్పారు.



# కేంద్రం సంచలన నిర్ణయం..!

## సీసీఏ అమలుకు విధివిధానాలను ప్రకటించనున్న హోంశాఖ..!

**న్యూఢిల్లీ:**త్వరలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగనున్నది. మరో వైపు కేంద్రం సంచలన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. మరోసారి పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. సీఏఏ అమలుకు సంబంధించి విధివిధానాలను సోమవారం విడుదలయ్యే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నేటి రాత్రిలోగా హోంమంత్రిత్వ శాఖ సీఏఏ విధివిధానాలను నోటిఫై చేయనున్నట్లు తెలుస్తున్నది. ఇందు కోసం ప్రత్యేకంగా పోర్టల్‌ను సైతం సిద్ధం చేసిందని.. ఇందులో పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునే వీలుంటుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేసేందుకు సంబంధించిన అన్ని లాంఛనాలను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పూర్తి చేసింది. మూడు దేశాలకు చెందిర ఆరు ముస్లిమేతర వలస వర్గాలకు పౌరసత్వం కల్పించనున్నట్లు తెలుస్తున్నది. ఇటీవల పౌరసత్వ సవరణ చట్టం-2019కి సంబంధించిన నిబంధనలు రూపొందించేందుకు లోక్‌సభలో సబార్డినేట్ లెజిస్లేషన్‌పై పార్లమెంటరీ కమిటీ నుంచి కేంద్ర హోంమంత్రిత్వ శాఖ గడువు పొడిగింపునకు అనుమతి లభించింది.పౌరసత్వ సవరణ చట్టం నిబంధనల ప్రకారం.. పాక్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ముస్లింమేతర వలసదారులు భారత పౌరసత్వం




పొందేందుకు మార్గం సులభతరమవనున్నది.

# ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేస్తాం : మంత్రి పొంగులేటి



హైదరాబాద్ : మేము నాయకులం కాదు సేవకులమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ ప్రజా దీవెన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు అమలు చేసిందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యాన్ని కాంక్షిస్తూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని పేర్కొన్నారు. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన గ్యారంటీలను తప్పకుండా నెరవేర్చుతామని తెలిపారు.

# సీఏఏ రూల్స్‌ను ఇవాళ నోటిఫై చేయనున్న కేంద్ర సర్కారు!

**న్యూఢిల్లీ:** కేంద్ర హోంశాఖ ఇవాళ కీలక నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. వివాదాస్పదమైన పౌరసత్వ సవరణ బిల్లు చెందిన సవరణ నోటిఫికేషన్ హోంశాఖ రిలీజ్ చేస్తుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందే సీఏఏను అమలు చేస్తామని ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్న విషయం తెలిసిందే. సీఏఏ ఈ దేశానికి చెందిన చట్టమని అని, దాన్ని కచ్చితంగా నోటిఫై చేస్తామని ఆయన గతంలో అన్నారు.పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాల నుంచి వలస వచ్చినవాళ్లకు మతం ఆధారంగా పౌరసత్వాన్ని ఇవ్వనున్నారు. దీనికి సంబంధించిన బిల్లును 2019 డిసెంబర్‌లో క్లియర్ అయ్యింది. సీఏఏ పౌరసత్వాన్ని ఇస్తుందని, కానీ పౌరసత్వాన్ని లాక్కోదు అని షా తెలిపారు. అయితే కొందరు నేతలు మాత్రం సీఏఏను ఇప్పట్లో తమ రాష్ట్రాల్లో అమలు చేయబోమని పేర్కొన్న విషయం తెలిసిందే.



# కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం..

## సీఏఏపై నోటిఫికేషన్ విడుదల




హైదరాబాద్ :లోక్‌సభ ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌లో సీఏఏ నిబంధనలను వెల్లడిం చింది. కేంద్ర ప్రభుత్వం 2019 డిసెంబర్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదింపచేసుకొన్నది. మతపరమైన హింస కారణంగా 2014, డిసెంబర్ 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రిస్టియన్ మతస్తులకు పౌరసత్వం ఇచ్చేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు.అయితే 1955 పౌరసత్వ చట్టాన్ని సవరిస్తూ తీసుకొచ్చిన ఈ కొత్త చట్టంలో ముస్లింలను మినహాయించడం వివాదానికి దారితీసింది. ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రధానంగా ఈశాన్య రాష్ట్రాల్లో పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి.

# 'మల్లన్న' 8వ ఆదివారం వారం ఆదాయం ఎంతంటే?



**చేర్యాల :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 8వ ఆదివారం సందర్భంగా రూ.55,18,026 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీ, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్ర(మహా శివరాత్రి),శని ఆదివారాలలో ఆర్జిత సేవలు, గదులు, దర్శనాలు, ప్రసాదాల విక్రయం తదితర వాటి ద్వారా వచ్చిందన్నారు.మహా శివరాత్రి రోజున రూ. 16,54,043, శనివారం రూ.16,11,232, ఆదివారం రూ.22,52,751 వచ్చినట్లు తెలిపారు. మూడు రోజులకు మొత్తం ఆదాయం రూ.55,18,026 స్వామి వారి ఖజానాకు సమకూరినట్లు చెప్పారు. ఉత్సవాల సందర్భంగా ప్రతి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో స్వామి వారి ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయవర్గాలు వెల్లడించాయి.

# దారుణం.. 'జై అల్లు అర్జున్' అనాలంటూ ఓ యువకుడిని చితకబాదారు..




**బెంగళూరు :** పాన్ ఇండియా సినిమాలతో టాలీవుడ్ హీరోలకు ఇతర రాష్ట్రాల్లోనూ అభిమానులు ఏర్పడ్డారు. అయితే కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో అల్లు అర్జున్ అభిమానులు రెచ్చిపోయారు. ఓ గ్రౌండ్‌లో ఉన్న ఓ యువకుడిని కొంత మంది చుట్టుముట్టారు. జై అల్లు అర్జున్ అనాలంటూ అతనిపై పంచుల వర్షం కురిపించారు. రక్తం వచ్చే దాకా అతని ముఖం, తలపై పిడి గుద్దులతో విరుచుకుపడ్డారు. జై అల్లు అర్జున్ అనరా.. అప్పుడు వదులుతాం అంటూ దాడికి పాల్పడ్డారు. అయితే బాధిత యువకుడు ప్రభాస్ అభిమాని అని తెలుస్తోంది.

## బ్రెయిన్ డెడ్‌కు గురై ఇద్దరు మృతి.. 9 అవయవాలు దానం



**హైదరాబాద్ :** ఓ ఇద్దరు వ్యక్తులు బ్రెయిన్‌డెడ్‌కు గురయ్యారు. వారిద్దరికి చెందిన అవయవాలను దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు వారి కుటుంబ సభ్యులు. బ్రెయిన్ డెడ్‌కు గురైన వారిలో ఒకరు రైతు కాగా, మరొకరు పోలీసు కానిస్టేబుల్.వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ గంగాధర అంజయ్య(49) మార్చి 2వ తేదీన బైక్ ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అంజయ్యను కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ్నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి తరలించారు. ఐసీయూలో నాలుగు రోజులు ఉంచి చికిత్స అందించారు. మార్చి 10వ తేదీన మధ్యాహ్నం 12:15 గంటల సమయంలో అంజయ్య బ్రెయిన్‌డెడ్‌కు గురైనట్లు వైద్యులు నిర్ధారించారు.నల్లగొండ జిల్లాలోని దోనకల్ గ్రామానికి చెందిన 28 ఏండ్ల యాశ చిత్తరంజన్ రెడ్డి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతను రైతు కూడా. మార్చి 5వ తేదీన ఆయనకు తీవ్రమైన తలనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు నల్లగొండలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ్నుంచి మలక్‌పేటలోని యశోదకు తరలించారు. నాలుగు రోజుల పాటు ఐసీయూలో ఉంచినప్పటికీ అతని ఆరోగ్యం మెరుగుపడలేదు. మార్చి 9వ తేదీన మధ్యాహ్నం 2:05 గంటలకు బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు వైద్యులు తెలిపారు.ఇక ఈ ఇద్దరు బ్రెయిన్ డెడ్‌కు గురి కావడంతో వారి అవయవాలను దానం చేసేందుకు జీవన్ దాన్ సంస్థ కుటుంబ సభ్యులను ఒప్పించింది. ఇద్దరికి సంబంధించిన కిడ్నీలు, కార్నియాతో పాటు లివర్‌ను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. ఇద్దరి నుంచి 9 అవయవాలను దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు.

## బెస్ట్ శాండ్‌విచ్‌ల జాబితాలో వడ పావ్‌కు చోటు



**హైదరాబాద్ :**దేశ వాణిజ్య రాజధాని ముంబైలో స్ట్రీట్ ఫుడ్ గురించి ప్రస్తావన వస్తే లెజెండరీ వడ పావ్ ముందుగా అందరికీ గుర్తుకొస్తుంది. గత కొన్నే ండ్లుగా ఈ హాట్ డిష్‌కు దేశ విదేశాల్లో ఆదరణ పెరిగింది. నూనెలో డీప్ ఫ్రై చేసిన వడ, ఆపై లేయర్‌లో పావ్ (మెత్తడి బ్రెడ్ బన్) తో ఈ డిష్‌ను అల్లం చట్నీ సహా ఇతర చట్నీ లతో సర్వ్ చేస్తారు.ఇక ఈ క్రేజీ రెసిపీ ఇటీవల ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. ప్రముఖ ఫుడ్, ట్రావెల్ గైడ్ టేస్ట్ అట్లాస్ ప్రకటించిన ప్రపంచంలోనే బెస్ట్ శాండ్‌విచ్‌ల జాబితాలో వడ పావ్‌కు చోటు దక్కింది. ఈ జాబితాలో వడ పావ్ 19వ స్థానంలో నిలిచింది. 1960, 70ల్లో దాదర్ రైల్వే స్టేషన్ వద్ద స్ట్రీట్ ఫుడ్ వెండార్‌గా పనిచేసిన అశోక్ వైద్య తొలుత ఈ ఐకానిక్ స్ట్రీట్ ఫుడ్‌ను ప్రవేశపెట్టారని చెబుతారు.కార్మికుల ఆకలి తీర్చే పదార్థం సులభంగా తయారు చేయగలిగేది, అందుబాటు ధరలో లభించేలా ఉండేలా సులభంగా క్యారీ చేసేదిగా ఉండాలని

అశోక్ వైద్య ఆలోచించారని టేస్ట్ అట్లాస్ రాసుకొచ్చింది. ఈ విధంగా రుచికరమైన వడ పావ్ ఆవిర్భవించింది. ఇక ఇవాళ ఈ స్నాక్‌ను స్ట్రీట్ స్టాల్స్ నుంచి హైఫై రెస్టారెంట్స్ వరకూ పలు ఈటరీల్లో ఎంతో మంది ఎంజాయ్ చేస్తున్నారు. ఇది ముంబై కల్చర్‌లో ఓ భాగంలా మారింది. గ్లోబల్ బెస్ట్ శాండ్‌విచ్‌ల్లో ఫస్ట్ ర్యాంక్‌లో బహ్ మి నిలవగా టాంబిక్ డోనర్, షవర్మ టాప్ టూ, త్రీ స్థానాలను దక్కించుకున్నాయి.

## బీజేపీ 'దొంగ మార్కెట్'ను నాశనం చేస్తాం.. కాగడ మంటల సెగ చూపిస్తాం : ఉద్ధవ్ ఠాక్రే




**ముంబై:** లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 'దొంగ మార్కెట్'ను నాశనం చేస్తామని శివసేన (యూటీబీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. గతంలో తమ స్నేహాన్ని చూసిన బీజేపీ ఇప్పుడు తమ ఎన్నికల గుర్తైన కాగడ మంటల సెగ చూస్తుందని మండిపడ్డారు. ఆదివారం ముంబై సబర్బన్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎప్పుడూ ఏ ఉద్యమంలోనూ, పోరాటంలో పాల్గొనలేదని గుర్తు చేశారు.

'స్వాతంత్ర్య ఉద్యమంలో, సంయుక్త మహారాష్ట్ర పోరాటంలో లేదా మరాఠ్వాడా ముక్తి సంగ్రామంలో బీజేపీ భాగం కాలేదు. దానికి లాక్కోవడమే తెలుసు. ఎన్నికల్లో బీజేపీ 'చోర్ బజార్'ను నాశనం చేస్తాం. అది (బీజేపీ) మా స్నేహాన్ని చూసింది. ఇప్పుడు మన 'మషాల్' (ఎన్నికల చిహ్నమైన కాగడ) వేడిని చూస్తుంది' అని అన్నారు.కాగా, బీజేపీ అవినీతి కార్యక్రమాల్లో భాగం కావద్దని ముంబై పౌర అధికారులను ఉద్ధవ్ ఠాక్రే కోరారు. ముంబై వాయువ్య లోక్‌సభ స్థానం అభ్యర్థి అమోల్ కీర్తికర్ అని పునరుద్ఘాటించారు. మరోవైపు సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన సిట్టింగ్ ఎంపీ గజానన్ కీర్తికర్ కుమారుడు అమోల్‌ను అభ్యర్థిగా ఉద్ధవ్ ఠాక్రే ప్రకటించడంపై 2019లో అక్కడి నుంచి పోటీ చేసి ఓడిన కాంగ్రెస్ నాయకుడు సంజయ్ నిరుపమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వ్యవసాయ పొలంలో భారీ మొసలి..

### జూరాల ప్రాజెక్టులో వదిలిన అధికారులు



**జోగులాంబ గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామ శివారులో గల వ్యవసాయ పొలంలో భారీ మొసలిని సోమవారం గ్రామస్తులు గుర్తించారు. ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నీళ్లు అడుగంటడంతో రిజర్వాయర్ నుంచి గ్రామ శివారులో గల రంగారెడ్డి అనే రైతు వ్యవసాయ పొలంలో ముండ్ల చెట్ల పొదలలో మొసలి ప్రత్యక్షమైంది. స్థానికులు చూసి భయాందోళనకు గురై వెంటనే డీఎఫ్‌వో అధికారులకు సమాచారం అందించారు. వారు మొసలిని బంధించి జూరాల ప్రాజెక్టులో విడిచిపెట్టారు. మొసలి బరువు 130 కిలోల వరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## కశ్మీర్‌లో ఇండియా కూటమిలో విబేధాలు..! సీట్లు త్యాగం చేయబోమన్న ఒమర్ అబ్దుల్లా



**న్యూఢిల్లీ :** జమ్ముకశ్మీర్‌లో ఇండియా కూటమిలో విబేధాలు ఏర్పడ్డాయి. సీట్ల సర్దుబాటు విషయంలో నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లా, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ నాయకురాలు మెహబూబా ముఫ్తీ మధ్య స్వల్ప విబేధాలు ఏర్పడ్డాయి.

# ఆల్ టైం గరిష్టానికి బంగారం ధర.. అదే బాటలో వెండి..

## కారణమిదేనా..?!



**హైదరాబాద్ :**దేశీయ బులియన్ మార్కెట్లో సోమవారం బంగారం, వెండి ధరలు ఆల్ టైం గరిష్ట రికార్డ్ నెలకొల్పాయి. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో ఆల్టర్నేటివ్ పెట్టుబడులకు స్వర్గధామంగా నిలిచిన బంగారం ధరకు రెక్కలొచ్చాయి. పది గ్రాముల బంగారం (24 క్యారెట్స్) ధర సుమారు 3.5 శాతం పెరిగి రూ.66,270 వద్ద ముగిసింది. గత జనవరిలో స్వల్పంగా పడిపోయిన పసిడి ధర.. మార్చి నెల 11 రోజుల్లోనే ఆల్ టైం గరిష్టానికి దూసుకెళ్లడం ఇదే తొలిసారి. ఇక ఆభరణాల తయారీకి వినియోగించే 22-క్యారట్ల బంగారం తులం ధర రూ.60,750 వద్ద ముగిసింది. గ్లోబల్ మార్కెట్లలో ఔన్స్ బంగారం ధర 2178.62 డాలర్లు పలుకుతుంది.దే సమయంలో వెండి ధర కూడా పెరిగింది. రూ.274 పుంజుకుని రూ.72,539 వద్ద స్థిరపడింది. 10న కిలో వెండి ధర ఆదివారం రూ.77,265లకు పెరిగింది. గతేడాది డిసెంబర్ మూడో తేదీన రూ.77,073 పలికింది.2024లో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం నెలకొంటుందన్న భయాలు, పెండ్లిండ్ల సీజన్ కావడంతోపాటు డాలర్ ఇండెక్స్ బలహీన పడటం, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారం నిల్వలు పెంచుకోవడం కూడా దాని ధరల పెరుగుదలకు కారణమని తెలుస్తున్నది.ఈ నెలలోని 11 రోజుల్లో బంగారం, వెండి ధరలు పెరిగిపోయాయి. మార్చి ఒకటో తేదీన రూ.62,592గా ఉన్న 24 క్యారట్ల బంగారం తులం ధర మార్చి 11న రూ.66,270 పలికింది. అంటే రూ.3678 పెరిగిందన్న మాట.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

## 616 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



**హైదరాబాద్ :**దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పవనాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపింది. క్రితం సెషన్‌తో పోలిస్తే స్వల్ప లాభాల్లోనే సూచీలు మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకుతున్నాయి. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేదు. సెన్సెక్ట్ ఉదయం 74,175.93 పాయింట్ల వద్ద మొదలైంది. ప్రారంభంలో 74,187.35 పాయింట్లకు పెరిగిన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 73,433.91 పాయింట్ల కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 616.75 పాయింట్ల నష్టంతో.. 73,502.64 వద్ద ముగిసింది.నిఫ్టీ సైతం 160.90 పాయింట్లు నష్టపోయి.. 22,332.65 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,005 షేర్లు లాభాల్లో ట్రేడవగా.. 2,790 షేర్లు క్షీణించాయి. మరో 131 షేర్లు మారలేదు. నిఫ్టీలో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, బజాజ్ ఆటో, ఎస్‌బీఐ టాప్ లూజర్స్‌గా నిలిచాయి. అపోలో హాస్పిటల్స్, నెస్లే ఇండియా, సిప్లా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ లాభపడ్డాయి. ఆటో, క్యాపిటల్ గూడ్స్, ఎఫ్ఎంసీజీ, ఆయిల్ అండ్ గ్యాస్, బ్యాంక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రియల్టీ, మెటల్, పవర్ 0.5-1శాతం చొప్పున క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 2శాతం పతనమయ్యాయి.

# ఈ అలవాట్లతో జాగ్రత్త శారీరక దురలవాట్లు ఎంత ప్రమాదమో..

**హైదరాబాద్ :**శారీరక దురలవాట్లు ఎంత ప్రమాదమో.. ఆర్థికపరమైన దురల వాట్లూ అంతే ప్రమాదం. ఆర్థిక క్రమశిక్షణ లేక కొందరు, అది ఉన్నప్పటికీ అవగాహన లేక తప్పుడు నిర్ణయాలు తీసుకొని మరికొందరు పెద్ద ఎత్తున మూల్యం చెల్లించుకుంటూంటారు. అలాంటివారి కోసం నిపుణులు ఏం చెప్తున్నారో చూ ద్దాం.తొందరపాటు ఎలాంటి అవగాహన లేకుండా, విచారణ చేయకుండా తొందరపడి నేరుగా స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టడం నష్టాలకు దారితీయవచ్చు. స్టాక్ మార్కెట్లపై విశ్లేషణ చేసి, పూర్తిగా రిసెర్చ్ చేశాకే ఓ నిర్ణయానికి రావడం ఉత్తమం. ఇక ఈక్విటీ మార్కెట్లపై అవగాహనను పెంచుకోవడానికి అస లు సమయమే లేని చిన్న మదుపరులు ఈ పెట్టుబడులకు దూ రంగా ఉండటమే లాభదాయకం. అయితే మ్యూచువల్ ఫండ్స్ ద్వారా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులకు దిగడం ఒకింత తెలివైన పనేనని నిపుణులు చెప్తున్నారు. అయినప్పటికీ మీకొచ్చే ఆదా యం మార్కెట్ ఒడుదొడుకులకు లోబడే ఉంటుందన్నది మరు వద్దు. మొత్తానికి ఇతరులు పెట్టారనో.. వారిని అనుసరిద్దామనో కాకుండా ఎక్స్‌పర్ట్స్ సలహాలతో ముందుకెళ్తేనే ప్రయోజనం.అతితో అనర్థాలే..కొందరు ఏం చేసినా అపరిమిత స్థాయిలోనే ఉంటుంది. ఈ క్రమంలోనే విపరీతంగా స్టాక్స్‌ను కొంటూంటారు. అలాగే ఫండ్స్‌నూ అదేస్థాయిలో రకరకాల పెట్టుబడి సాధనాల్లోకి మళ్లిస్తూ ఉంటారు. అయితే వైవిధ్యం అనేది వ్యూహమే అయినా.. ఒక మోతాదు దాటితే దుష్పరిణామాలకే దారితీస్తుంది. మీ పోర్ట్‌ఫోలియోలో వివిధ రంగాల నుంచి 15-20 శాతం స్టాక్స్.. మీ పోర్ట్‌ఫోలియో రిస్క్‌ను తగ్గిస్తుంది. అయితే ఇంతకు మించితే ఎటువంటి లాభమూ దక్కదు. కాబట్టి స్టాక్స్ కొనుగోలు, నిధుల మళ్లింపుల్లో అతి పని కిరాదు.పొదుపుపై అశ్రద్ధపొదుపును ఎప్పుడూ అశ్రద్ధ చేయవద్దు. ప్రతీ వ్యక్తికి ఉండాల్సిన ఆర్థిక క్రమశిక్షణలో తెలివైన పెట్టు బడు లకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో.. పొందికైన పొదుపునకూ అంతే స్థానం ఉంటుంది. యుక్త వయస్సు నుంచే సేవింగ్స్‌ను అల వాటు చేసుకుంటే ఆకర్షణీయ లాభాలను పొందవచ్చు. ముఖ్యంగా అనుకోని ఖర్చులను తేలిగ్గా అధిగమించవచ్చు. ఇక నేటి యువతలో చాలామందికి కెరియర్ ప్రారంభంలోనే మంచి ఉద్యోగాలు, పెద్ద జీతాలు దక్కుతున్నాయి. అయితే క్రెడిట్ కార్డులు, ఖరీదైన మొబైల్ ఫోన్లు.. ఇలా లైఫ్‌ను ఎంజాయ్ చేయ డంపైనే దృష్టి పెడుతున్నారు వీరంతా. కానీ అత్యవసర పరిస్థితుల కోసం సేవింగ్స్‌పై మాత్రం మొగ్గు చూపడం లేదు. కనుక పొదుపుపై నిర్లక్ష్య ధోరణి వీడాలి.పన్ను కోణంలో చూడొద్దు ప్రతీది పన్ను కోణంలో చూడవద్దు. పెట్టుబడులైనా, బీమా అయినా పన్ను మినహాయింపులను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవద్దు. ముఖ్యంగా బీమా పాలసీల విషయంలో ఈ రకమైన ఆలోచన శ్రేయస్కరం కాదు. ఎందుకంటే పన్ను మిన హాయింపుల కోసం బీమా పాలసీలను తీసుకుంటే.. కావాల్సిన ప్రయోజనాలను మీరు కోల్పోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మనకు అవసరమైన బీమాలో భాగంగానే పన్ను ప్రయోజనాలు దక్కాలిగానీ..




# ఎస్బీఐ వుయ్‌కేర్ ఎఫ్‌డీ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**హైదరాబాద్ :**ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఓ ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ)ను అందిస్తున్నది. ఎస్బీఐ వుయ్‌కేర్ పేరుతో వచ్చిన ఈ ఎఫ్‌డీ కాలపరిమితి 5-10 ఏండ్లుగా ఉన్నది. కొత్త డిపాజి ట్లతోపాటు కాలపరిమితి తీరిన పాత డిపాజిట్ల రెన్యువల్‌కూ ఈ స్కీం అందుబాటులో ఉంటుంది. ఇందులో చేరేందుకున్న గడు వు ఈ నెలాఖరే. ఇతర ఎఫ్‌డీలతో పోల్చితే ఇందులో వడ్డీరేటు ఆకర్షణీయంగా ఉండటం విశేషం. పెద్ద ఎత్తున డిపాజిట్లు చేసేవారికీ ఈ స్కీం




# గుండెపోటు అనంతరం కోమాలోకి వెళ్లిన నటి

మాదక ద్రవ్యాల వినియోగం నుంచి కోలుకునేందుకు రీహాబిలిటేషన్ క్యాంప్‌లో ఉన్న నటి ఎమిలీ విల్లిస్ (25)కు గుండెపోటు రావడంతో కోమాలోకి

ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, వెంటిలేటర్‌పై చికిత్స పొందుతోందని విల్లిస్ కుటుంబసభ్యులు వెల్లడించారు. ఏ క్షణం ఎలాంటి వార్త వినేందుకైనా సిద్ధంగా ఉండాలని అభిమానులను వారు అప్రమత్తం చేశారు.

మందుల ఓవర్‌డోస్ వల్లనే ఆమెకు గుండెపోటు వచ్చిందనే వార్తలను నటి తండ్రి మైఖేల్ విల్లిస్ తోసిపుచ్చారు. ఆమెకు నిర్వహించిన టాక్సికాలజీ పరీక్షలు నెగెటివ్‌గా వచ్చాయని తెలిపారు. గుండె పోటుకు గురయ్యే ముందు ఆమె వారం రోజులుగా రీహాబిలిటేషన్ చికిత్స పొందుతున్నారు.డ్రగ్స్ వినియోగం నుంచి బయటపడి తిరిగి ఆరోగ్యంగా బయటకు వచ్చేందుకు ఎమిలీ విల్లిస్ ఎంతగానో ప్రయత్నించిందని తండ్రి వివరించారు.

కాగా రెండేండ్ల కిందట ఎమిలీ అడల్ట్ ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి బయటకు వచ్చింది. ఎమిలీ రికవరీ కోసం ఎంతోమంది విరాళాలతో ముందుకొచ్చారని వారందరికీ కుటుంబసభ్యుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని మైఖేల్ విల్లిస్ పేర్కొన్నారు.





# చిత్ర పరిశ్రమలో విషాదం..

## డైరెక్టర్ సూర్యకిరణ్ కన్నుమూత

తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకున్నది. ప్రముఖ దర్శకుడు సూర్య కిరణ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం చెన్నైలో తుదిశ్వాస విడిచారు. ఆయన కామెర్ల వ్యాధితో బాధపడుతున్నట్లుగా సమాచారం. సూర్య కిరణ్ తెలుగులో 2003లో వచ్చిన 'సత్యం' చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. మొదట మలయాళంలో కెరీర్‌ను ప్రారంభించిన సూర్య కిరణ్ తెలుగు, తమిళంలోనూ పలు చిత్రాలను తెరకెక్కించారు. సత్యం, ధన 51 చిత్రాలతో సుమంత్‌ని మాస్ హీరోగా నిలబెట్టారు. దాంతో పాటు తనని తాను దర్శకుడిగా ప్రూవ్ చేసుకున్నారు.సూర్య కిరణ్ చైల్డ్ ఆర్టిస్ట్‌గాను పని చేశారు. ఆ తర్వాత రచయితగా, దర్శకుడిగా పని చేశారు. ఇప్పటి వరకు ఆయన ఆరు సినిమాలకు దర్శకత్వం వహించారు. తెలుగులో సత్యం, ధన 51, బ్రహ్మాస్త్రం, రాజుభాయ్ చిత్రాలున్నాయి. వీటితో పాటు చాప్టర్6, నీలిమలై చిత్రాలను తెరకెక్కించారు. కెరీర్ తొలినాళ్లలో హిట్ చిత్రాలు తీసినా ఆ తర్వాత.. అనుకున్నంతగా రాణించకపోవడంతో ఆయన డిప్రెషన్‌లోకి వెళ్లారు. తెలుగు రియాలిటీ షో బిగ్‌బాస్ నాలుగో సీజన్‌లో రెండో కంటెస్టెంట్ ఎంట్రీ ఇచ్చాడు. 2005లో హీరోయిన్ కళ్యాణి పెళ్లి చేసుకున్నారు. కళ్యాణి సూర్య కిరణ్ చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. అయితే, 2016లో ఇద్దరు విడాకులు తీసుకున్నారు.




## సత్తా చాటిన ఓపెన్ హైమర్.. బెస్ట్ మూవీ, బెస్ట్ యాక్టర్ సహా 7 ఆస్కార్ అవార్డులు




అణుబాంబును కనిపెట్టిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త రాబర్ట్ ఓపెన్‌హైమర్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన బయోగ్రాఫికల్ థ్రిల్లర్ 'ఓపెన్ హైమర్' మరోసారి సత్తా చాటింది. ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డ్సులో ఉత్తమ హీరో, డైరెక్టర్ సహా ఏడు విభాగాల్లో అవార్డులను తన ఖాతాలో వేసుకున్నది. ఈ సినిమాను రూపొందించిన క్రిస్టోఫర్ నోలన్ తొలిసారిగా అకాడమీ అవార్డు అందుకున్నాడు.గతేడాది జులై 21న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన ఈ సినిమా 77వ బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డుల్లో ఉత్తమ చిత్రంతోపాటు ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమ సినిమాటోగ్రఫీ, ఉత్తమ స్కోర్ సహా ఏడు విభాగాల్లో పురస్కారాలు దక్కించుకుంది. అదేవిధంగా అత్యధిక గోల్డెన్ గ్లోబ్ అవార్డులు గెలుచుకున్న సినిమాగా కూడా నిలిచింది. బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ మోషన్ పిక్చర్ డ్రామా, బెస్ట్ మేల్ యాక్టర్ అవార్డుల తోపాటు బెస్ట్ మేల్ సపోర్టింగ్ యాక్టర్ (రాబర్ట్ డౌనీ జూనియర్), బెస్ట్ ఒరిజినల్ స్కోర్ (లుడ్విగ్ గోరాన్సన్) అవార్డులు కూడా సొంతం చేసుకుంది.ఆస్కార్స్‌లో ఓపెన్ హైమర్..ఉత్తమ చిత్రం– ఓపెన్ హై మర్,బెస్ట్ డైరెక్టర్– క్రిస్టోఫర్ నోలన్,బెస్ట్ యాక్టర్– కిలియన్ మర్ఫీ,బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్– రాబర్ట్ డౌనీ జూనియర్,బెస్ట్ ఒరిజినల్ స్కోర్– వాట్ వాజ్ ఐ మేడ్ ఫర్,బెస్ట్ సిని మాటోగ్రఫీ– ఓపెన్ హైమర్,బెస్ట్ జెన్నిఫర్ లేమ్

# జపాన్ ఫేమస్ యానిమేటర్‌కు 20 ఏళ్ల తర్వాత రెండో ఆస్కార్


**లాస్ ఏంజిల్స్:** జపాన్ ప్రఖ్యాత యానిమేటర్ హయావో మియాజాకి ఈ ఏడాది ఆస్కార్ అందుకున్నాడు. ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రానికి వర్క్ చేసినందుకు ఆయన్ను ఆ అవార్డు వరించింది. అయితే దాదాపు 20 ఏళ్ల బ్రేక్ తర్వాత హయావో రెండో సారి ఆస్కార్ అవార్డును గెలుచుకోవడం విశేషం. 2003లో తొలిసారి అతను తన ఖాతాలో ఆస్కార్ వేసుకున్నాడు. స్పిరిటెడ్ అవే చిత్రానికి ఆ అవార్డు దక్కింది. ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రాన్ని సెమీ ఆటోబయోగ్రఫీ తరహాలో తీశారు. ఆస్కార్స్‌లో బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ క్యాటగిరీలో అది అవార్డును ఎగురేసుకుపోయింది.యానిమేషన్



హౌజ్ స్టూడియో గిబ్లి వ్యవస్థాపకుడు ఈయనే. 2014లో హయావో గౌరవ ఆస్కార్‌ను కూడా అందుకున్నారు. కంప్యూటర్ గ్రాఫిక్స్‌లో ప్రత్యేక శైలితో హయావో ఆకట్టుకున్నాడు. గడిచిన దశాబ్ధంలో తాను పనిచేయడం సంతోషకరంగా ఉందన్నాడు. 83 ఏళ్ల జపాన్ యానిమేటర్ హయావో మియాజాకి తీసిన ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రానికి గ్లోడెన్ గ్లోబ్ అవార్డు కూడా దక్కింది. డిస్నీ తీసిన ఎలిమెంటల్, స్పైడర్ మ్యాన్ ఎక్రాస్ ద స్పైడర్ వర్స్ చిత్రాలను బీట్ చేసిందా సినిమా. ఓ చిన్న పిల్లోడు రెండో ప్రపంచ యుద్ధ సమయంలో తల్లికి దూరమైన తర్వాత ఓ బాతు లాంటి పక్షికి దగ్గరవుతాడు.

# 50 ఏళ్ల కిందటి సీన్ రిపీట్..

## ఆస్కార్ వేదికపైకి నగ్నంగా వచ్చిన నటుడు జాన్ సీనా..



ప్రపంచ సినీరంగంలో అత్యంత ప్రతిష్మాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరుగుతున్నాయి. 96వ అకాడమీ అవార్డుల ప్రధానోత్సవ వేడుకకు దేశ, విదేశాల నుంచి సినీ తారలు హాజరయ్యారు. ఈ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఊహించని ఘటన చోటు చేసుకుంది. ఓ నటుడు నగ్నంగా వేదికపైకి వచ్చి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు.ప్రముఖ హాలీవుడ్ నటుడు, రెజ్లర్ జాన్ సీనా గురించి హాలీవుడ్ సినీ ప్రేమికులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. పలు యాక్షన్ మూవీల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తాజాగా 96వ అకాడమీ అవార్డుల వేడుకల్లో ఎవరూ ఊహించని అవతారంలో ఎంట్రీ ఇచ్చాడు. ఒంటి మీద నూలు పోగు లేకుండా ఆస్కార్ వేదికపైకి వచ్చి అందరినీ షాక్‌కు గురి చేశాడు. అంతేకాదు.. 'బెస్ట్ కా స్ట్యూమ్స్' విజేతను కూడా ప్రకటించాడు. 'పూర్ థింగ్స్' మూవీకి ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్ విభాగంలో ఆస్కార్ లభించింది.

# ఆస్కార్ వేదికపై మరోసారి మెరిసిన ఆర్‌ఆర్‌ఆర్..



టాలీవుడ్ దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన సూపర్ హిట్ చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్' . స్టార్ నటులు జూనియర్ ఎన్టీఆర్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మూవీ ఎన్నో రికార్డులను తిరగరాసింది. పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ప్రపంచ సినీరంగంలో అత్యంత ప్రతిష్మాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డును కూడా సొంతం చేసుకుంది.

ఈ చిత్రం నుంచి గతేడాది జరిగిన ఈ ప్రతిష్మాత్మక అకాడమీ అవార్డుల వేడుకల్లో ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 'నాటు నాటు' పాటకు ఆస్కార్ వరించిన విషయం తెలిసిందే. తాజాగా ఆస్కార్ వేడుకల్లో మరోసారి ఈ పాట మెరిసింది. లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో 96వ అకాడమీ అవార్డుల ప్రధానోత్సవం అట్టహాసంగా జరు గుతోంది. ఈ వేడుకల్లో 'ఆర్‌ఆర్‌ఆర్' దృశ్యాలు కనిపించాయి. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటరిగీలో అవార్డును ప్రకటించే సమయంలో తెరపై 'నాటు నాటు' పాటను పదర్శించారు. ఎన్టీఆర్, చరణ్ వేసిన 'నాటు నాటు' హుక్ స్టెప్ విజువల్స్ కనిపి ంచాయి. సాధారణంగా ఏ అవార్డు ఇచ్చినా, నామినీల వివరాలతో పాటుగా, గతేడాది ఆ కేట గిరిలో అవార్డు పొందిన సినిమా తాలుకూ విజు వల్స్ ప్లే చేయడం పరిపాటి. అలా 'నాటు నాటు' పాటని మరోసారి ఆస్కార్ వేదికపై చూసుకొనే అవకాశం